విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 27-02-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 144 పేజీలు : 8 వెల : 1 రూపాయి

స్థిరమైన అభివృద్ధి సాధించడమే లక్ష్యం

మీ సలహాలు, సూచనలు కావాలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి : ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17 అంశాల్లో 2030 నాటికి స్థిరమైన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా నేషనల్ టౌన్ అండ్ కంట్రీ ప్లానర్స్ కాన్ఫరెన్స్ జరుపుకొంటున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సదస్సు ముగిసేనాటికి ఆయా రంగాల్లో ప్రస్తుతం మనమేం చేస్తున్నాం, భవిష్యత్తులో ఏం చెయ్యాలన్నదానిపై ఒక నిశ్చితమైన అభిప్రాయానికి వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా ఆధ్వర్యంలో విశాఖలో జరుగుతున్న 69వ జాతీయ టౌన్ అండ్ కంట్రీ ప్లానర్స్ కాన్ఫరెన్స్‌కు సీఎం జగన్ వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి ఈ సమావేశానికి హాజరైన టౌన్ ప్లానింగ్ అధికార్లు, డైరెక్టర్లు, అకడమిస్టులు, పరిశోధకులు, ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ రంగాల నుంచి వచ్చిన నిపుణులకు అభినందనలు తెలిపారు.

అదే విధంగా ఐటీపీఐ అధ్యక్షుడు శ్రీ ఎన్ కె పటేల్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ వి రాములు, సెక్రటరీ జనరల్ శ్రీ ఎస్ బి కుదాంకర్‌తో పాటు ఏపీ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి వై శ్రీలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక కరోనా కారణంగా చోటుచేసుకున్న మార్పుల గురించి సీఎం జగన్ మాట్లాడుతూ.. యునైటెడ్ నేషన్స్ నిర్దేశిత లక్ష్యాల దిశగా అడుగులు వేయాల్సిన ఆవశ్యకత గురించి ప్రస్తావించారు. అదే విధంగా.. "కోవిడ్ కంటే ముందు కోవిడ్ తర్వాత ఏర్పడ్డ పరిస్థితులు అందరికీ తెలిసినవే. వర్క్ ఫ్రమ్ హోం విధానం ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ విధానం ఇంకా ఎన్ని రోజులుంటుందో, నెలలుంటుందో తెలియని పరిస్థితి. పరిస్థితి ఇలాగే కొనసాగితే దీనికోసం భవిష్యత్తులో ఇంకా ఏ విధమైన మౌలికసదుపాయాలు కల్పించాల్సి వస్తుందనేది ఆసక్తికరమైన అంశం. ఈ అంశంలో మీ సూచనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని సభికులను ఉద్దేశించి పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ

పర్యావరణ పరిరక్షణ గురించి సీఎం జగన్ మాట్లాడుతూ... "రెండో అంశం పర్యావరణం గురించి. వాతావరణ మార్పుల గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు, ప్రతి ఒక్కరూ ఈ సమస్యపై పోరాటం చేస్తున్నారు. అడ్డూ, అదుపూ లేని మానవ చర్యల వల్ల గ్రీన్ హౌస్ గ్యాసెస్, కర్బన ఉద్గారాలు ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో మనం ఏ రకమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందో గుర్తించాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.

పట్టణాల్లో పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

"మూడో అంశం పేద, మద్యతరగతి ప్రజలకు ఇళ్ల నిర్మాణం గురించి మాట్లాడాల్సి వస్తే... నగరాల్లో భూములు ధరలు గణనీయంగా పెరిగిపోతున్నాయి. మరోవైపు ఈ వర్గాల ప్రజలు భరించలేని స్థాయిలో అద్దెలు పెరిగిపోతున్నాయి. ఈ పెరిగిన ధరలు వల్ల అత్యధిక రేట్లతో భూములు సేకరించడం ప్రభుత్వానికి కూడా భారం అవుతుంది. ప్రభుత్వానికి భారం లేకుండా చేసేందుకు ఈ సమస్య పరిష్కారానికి మీ నుంచి వచ్చే ఏ సూచన అయినా తీసుకోవడానికి సిద్ధం.అదే సమయంలో పేద, మద్యతరగతి ప్రజలకు ఇళ్లు కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. ఈ విషయం మీ సూచనల కోసం ఎదురు చూస్తున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

నీటి నిర్వహణ- సమగ్ర ప్రణాళిక

అదే విధంగా... "ఈ సందర్భంగా నీటి నిర్వహణపై కూడా చర్చించాల్సిన అవసరం ఉంది. మనం ఒక రకంగా ప్లాన్ చేస్తే... మరోవైపు గణనీయంగా పెరిగిపోతున్న నగరాలు వల్ల ఆయా ప్రాంతాలకు

తరువాయి 2లో..

పరపతి వ్యవస్థలో పారదర్శకతకు చర్యలు

: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ : దూకుడుగా రుణాలిచ్చే పేరుతో పది పన్నెండేండ్ల కిందట దేశంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం తీవ్రంగా దెబ్బతిన్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పతనమైన పరపతి వ్యవస్థను చక్కదిద్ది పారదర్శకతను తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. గతంలో మాదిరి రాని బాకీలను కార్పెట్ కింద దాచేందుకు బదులు ఒక్కరోజు బకాయి పడిన బాకీలను వెల్లడించడం తప్పనిసరి చేశామని అన్నారు. అయితే వ్యాపారంలో ఒడిదుడుకులను ప్రభుత్వం అర్థం చేసుకుంటుందని, ప్రతి వ్యాపార నిర్ణయానికి దురుద్దేశాన్ని ఆపాదించరాదని గుర్తెరిగిందని పేర్కొన్నారు.

ఆర్థిక సేవల రంగానికి బడ్జెట్ కేటాయింపులు, నిబంధనల అమలుకు సంబంధించి ప్రధాని మోదీ శుక్రవారం ఓ వెబినార్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి డిపాజిటర్, ఇన్వెస్టర్‌కు నమ్మకం, పారదర్శకతను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బ్యాంకింగ్, బ్యాంకిగేతర రంగాల్లో పాత పద్ధతులకు స్వస్తి పలుకుతామని చెప్పారు. దేశ బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

ఈ దిశగా బడ్జెట్‌లో పలు చర్యలను పొందుపరి చామని గుర్తుచేశారు.

ఆ న్యూస్ పూర్తిగా అవాస్తవం.. వైరల్ చేయొద్దు!

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి : గత కొన్ని రోజులుగా పాఠశాలలకు సెలవులంటూ సోషల్ మీడియాలో వస్తున్న న్యూస్ అవాస్తవమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరోనా వైరస్ సాకు చూపి మార్చి 1వ తేదీ నుండి పాఠశాలలకు సెలవులంటూ వైరల్ అవుతున్న వార్తలో నిజం లేదన్నారు. అది పూర్తిగా అవాస్తవం.. దాన్ని ఎవరూ వైరల్ చేయద్దన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. సైబర్ క్రైమ్‌లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. యధావిధిగా పాఠశాలలు నడుస్తాయని,

తరువాయి 2లో..

కొత్త ఒరవడి సృష్టించి

సీఎం జగన్‌కు కానుకగా ఇస్తాం

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి

వైఎస్సార్ కడప : ఏపీ పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 80 శాతానికి పైగా గెలుపొందారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. మునిసిపల్, జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఈ గెలుపులతో కొత్త ఒరవడి సృష్టించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. నాయకుల నుంచి కార్యకర్తల వరకు సమిష్టిగా అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కుప్పంలో కూడా ఊడుచుకుని పోయిన చంద్రబాబు..మతిస్థిమితం తప్పి రాజకీయ అంశాలు వదిలేసి అనవసర ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించాడు.

టీడీపీ నాయకులకూ అర్థం కాక అసంబద్ధ ప్రేలాపణలు చేస్తున్నారని సజ్జల వ్యంగస్త్రాలు సంధించారు. చంద్రబాబు మళ్ళీ మునిసిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మ్యానిఫెస్టో విడుదల చేశారని.. అమలు కానీ పనులు, హామీలను పొందుపర్చి మ్యానిఫెస్టో నాటకాలు అడుతున్నాడని మండిపడ్డారు. దీనిపై ఎస్ఈకీ ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు తిరస్కరించి చెత్తబుట్టలో వేసినా చంద్రబాబుకు బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాలు

తరువాయి 2లో..

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు లైన్ క్లియర్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు లైన్ క్లియర్ అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన 16 మధ్యంతర పిటిషన్లను హైకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఈ నేపథ్యంలో ఎస్ఈసీ నోటిఫికేషన్ ప్రకారమే ఎన్నికలు జరగనున్నాయి. కాగా, 12 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపల్, నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గతంలో షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం మార్చి 10న మున్సిపల్ ఎన్నికలు..14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

మార్చి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ గడువు.. అనంతరం అభ్యర్థుల

తరువాయి 2లో..

జివియంసి ఎన్నికల్లో వైసీపీ సునామి సృష్టిస్తుంది

- మంత్రి అవంతి శ్రీనివాస్

మధురవాడ : రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో వైసిపి సునామీ సృష్టిస్తుందని మంత్రి అవంతి అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆరో వార్డు బక్కన్నపాలెం లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశం లో వైసీపీ అభ్యర్థి డాక్టర్ లక్ష్మీ ప్రియాంక తో కలిసి మంత్రి అవంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జీవీఎంసీ పీఠాన్ని వైసీపీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు.

ఇప్పటికే పంచాయతీలలో వైసీపీ సునామి సృష్టించిందని, ప్రజలందరూ వైసీపీ పక్షాన్నే వున్నారని అన్నారు, త్వరలో జరగబోయే జీవీఎంసీ ఎన్నికలలో ఇతర పార్టికలు వేసి వృధా చెయ్యకుండా ఫ్యాన్ గుర్తుపై వేసి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి ఎన్టీఆర్ కాలానీ, బక్కన్నపాలెం, కొత్తూరు తదితర ప్రాంతాలలో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అవంతి సంస్థల డైరెక్టర్ శ్రావణ్ కుమార్, శివనందీష్, పోతిన శివ, పోతిన ప్రసాద్, పిళ్ళా సుజాత సత్యనారాయణ, పోతిన మూర్తి బాబు, రాఘవాచారి, సంజీవ్ తదితరులు పాల్గున్నారు.

దేవిశ్రీ పాటలే మనలని గెలిపిస్తాయి

మంత్రి అవంతి శ్రీనివాస్

విశాఖపట్నం : ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ పాటలు కార్పొరేషన్ ఎన్నికల్లో మన అభ్యర్థులను అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపిస్తాయిని అన్నారు వైస్ జగన్మోహన్ రెడ్డి పథకాలు తో ఆయన సాహిత్యం సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో దేవిశ్రీ పాటలు ఉన్నాయని వెయ్యి ప్రసంగాలు కంటే ఓ పాట శక్తివంతమైనదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అండగా ఉన్నారని ఏ కష్టం వచ్చినా ప్రజలకు భరోసా కల్పించడం తో పాటు పనులు చేసి అండగా ఉన్నారని తెలిపారు పంచాయతీ ఎన్నికల్లో ఏవిదంగా భారీ మెజార్టీతో వైస్సాసీపీ అభ్యర్థులు ను గెలిపించారో మునిసిపల్ ఎన్నికల్లో అంతే మెజార్టీతో మన వాళ్ళని గెలి పించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అక్కరమాని పద్మావతి, రమునైడు రెడ్డి, అవంతి మహేష్, చిన బాబు, రమేష్,సురేష్ రాము ,చిన్న తదితరులు పాల్గున్నారు

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

ములగాడ: జీవీఎంసీ ఎన్నికలలో 61వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి గా బరిలో ఉన్న తనను ప్రజలు ఆదరించి కార్పొరేటర్ గా ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి ఆదర్శ్ వార్డు గా తీర్చిదిద్దుతానని వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ములంపాక నాగ వేణి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61 వ వార్డు లో కార్పొరేటర్ అభ్యర్థిని ములంపాక నాగవేణి గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు ఆమెకు నీరాజనాలు పలికారు. పలు చోట్ల మహిళలు ఆమెకు హారతులు పట్టి తమ అభిమానాన్ని చాటుకుని సంఘీభావాన్ని తెలిపారు. ఈ ప్రచార యాత్ర వెంకన్నపాలెం, రామకృష్ణ పురం, ప్రియ దర్శిని కాలనీ, ఇండస్ట్రియల్ కాలనీ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ పెద్దలు,మహిళలు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

స్థిరమైన అభివృద్ధి సాధించడమే లక్ష్యం

నీటినరఫరా పథకాలను పొడిగించాల్సిన అవసరం వస్తోంది. పట్టణాల్లో జనావాసాలు గణనీయంగా పెరిగిపోతున్నాయి. వారికి కూడా తగిన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. దీనిపై ఒక ప్రణాళిక అవసరం" అని పేర్కొన్నారు.

సమగ్ర తీర ప్రాంత అభివృద్ధి ప్రణాళిక

"సమగ్ర తీర ప్రాంత అభివృద్ధి ప్రణాళిక అనేది మన రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన అంశం. 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన రాష్ట్రం మనది. ఈ సదస్సు జరుగుతున్న విశాఖపట్నం ఏదైతే ఉందో... అది కూడా మీ సూచనల వల్ల గణనీయంగా లబ్ధి పొందనుంది. ఈ మూడు రోజుల సదస్సులో కచ్చితంగా విస్తృత ప్రయోజనం కలిగే అనేక అంశాలపై చర్చ జరుగుతుందని ఆశిస్తున్నాను.

ఈ సదస్సులో సమగ్రంగా మీరు చర్చించిన అంశాలను, సూచనలను నేను కచ్చితంగా ముందుకు తీసుకువెళ్తాను. మీ సలహాలు, సూచనల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని సీఎం జగన్ అన్నారు. "ఐ విష్ యు ఆల్ ద వెరీ సక్సెస్, ఆల్ ద వెరీ బెస్ట్" అంటూ విషెస్ తెలిపారు. ఈ సమావేశంలో సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

కొత్త ఒరవడి సృష్టించి సీఎం జగన్‌కు కానుకగా ఇస్తాం

ప్రజల హృదయాల వరకు వెళ్లాయని, అందుకే పంచాయతీ ఎన్నికల్లో విజయాన్ని అందించారని తెలిపారు. టీడీపీ దుకాణం మూసివేసి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి చంద్రబాబు నేర్చుకోవాలని హితవు పలికారు. నోటికి వచ్చిన బూతులు మాట్లాడుతూ అనుకూల మీడియాలో ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు.

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు లైన్ క్లియర్

తుది జాబితాను ప్రకటించనున్నారు. మార్చి 8వ తేదీ సాయంత్రంతో అభ్యర్థుల ప్రచారం ముగియనుంది. అవసరమైతే మార్చి 13న రీ పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. మార్చి 14న ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుంది.

ఆ న్యూస్ పూర్తిగా అవాస్తవం.. వైరల్ చేయొద్దు!

అందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. జూనియర్ కళాశాలలు కూడా షెడ్యూల్ ప్రకారం నడుస్తాయని వెల్లడించారు. నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అన్ని పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.

భారత దేశానికి మోదీ పాలకుడు మాత్రమే సర్వాధికారి కాదు

- తెలంగాణ గేయ రచయిత జయరాజు

గాజువాక: ఉక్కు ప్రైవేటీకరణ కు నిరసనగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కూర్మన్నపాలెం (స్టీల్ ప్లాంట్ ఆర్చి) వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శిబిరాన్ని తెలంగాణ గేయరచయిత జయరాజు శుక్రవారం ప్రారంభించారు. వీరినుద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత దేశానికి మోదీ పాలకుడు మాత్రమే సర్వధికారని ఆయన అన్నారు. దేశ సంపదను బహుళజాతి సంస్థలు కట్టబెట్టలని చూస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. దేశంలో అంతర్గత సంక్షోభాన్ని నివారించేందుకు రాష్ట్రపతి కలుగుజేసుకొవాలని ఆయన డిమాండ్ చేశారు.

మాజీ స్టీల్ ప్లాంట్ జెనరల్ మనేజర్ ఐ వి గణపతి రావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టంలో లేదని ఇది అప్పుల్లో ఉందని ఆయన స్పష్టం చేశారు. దీని మనుగడకు అవసరమైన సొంత గనులు కేటాయించాలి, దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చెర్మన్ సిహెచ్. నరశింగరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నయని ఆయన అన్నారు. ఇది దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని మలచేందుకు ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ కమిటీ ప్రతినిధులు, ఉక్కు కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ లో భాగస్వామ్యం కావాలి

విశాఖపట్నం : స్వచ్ఛ సర్వేక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జీవీఎంసీ జోన్ -5సహాయక వైద్యాధి కారి ఏ రాజేష్ పిలుపునిచ్చారు. ఈమేరకు స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో బాగంగా ఉత్తర నియోజక వర్గం పరిధి జీవీఎంసీ 38 సత్యనగర్ తదితర ప్రాంతల్లో శుక్రవారం తడి పొడి చెత్త సేకరణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పారిశుధ్య కార్మికులకు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని కోరారు. అదేవిదంగా ఎప్పటికప్పుడు పరిశరాలు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జివిఎంసి పారిశుధ్య సిబ్బంది పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

46వవార్డులో ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన కటుమురి సతీష్

కంచరపాలెం : 46 వార్డు లో ప్రచారంలో దూకుడు పెంచారు. కస్తూరి నగర్ పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు వచ్చే జీవీఎంసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కస్తూరినగర్ పరిసర ప్రాంతాల్లో గడప గడప కు వెళ్లి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. సతీష్ రాకతో కస్తురినగర్ , యువత, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడంతో ఒక్కసారిగా వీధిలో సంబరాలు మొదలై అడుగడుగునా పులా వర్షం కురిపించారు. జై జగన్ , జై కె.కె రాజు ,జై సతీష్ అంటూ నినాదాలతో ప్రచార హోరు కొనసాగింది.రోజురోజుకు జోరుగా హుషారుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడప కు వెళ్లి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ, విశాఖ మరింత అభివృద్ధి కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. స్థానిక ప్రజలు ఎంతో ఆదరాభిమానాలు వెదజల్లుతూ , మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికి, తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. కటుమురి సతీష్ మాట్లాడుతూ 46 వార్డు ను మోడల్ వార్డు గా తీర్చిదిద్దే బాధ్యత తనదని అన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలి అనేదే తమ లక్ష్యం అని అన్నారు.

జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చూసి ప్రజల్లో ప్రతి ఇంటికి వెళ్లేటప్పుడు ఇలాంటి మంచి నాయకుడు దొరకడం ప్రజల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు ప్రతిఒక్కరికీ సంక్షేమ పధకాలు అందుతున్నాయి అన్నారు ప్రజల్లో మంచి స్పందన వస్తుతుందిని అన్నారు ప్రజలు మా ఓటు ను జీవింతం జగ్మోహరెడ్డి గారు నాయకత్వనికి జగన్ పరిపాలనకె మా ఓటు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు ఎన్నికల పరిశీలకు కె.వి బాబా మాజీకార్పోరేటర్ సేనాపతి అప్పారావు,కె,చిన్నా, బి గోవింద్ రాజు ,ఎన్ కృష్ణ ,,,ఎమ్ వి రమణ, గంబారపు అప్పారావు ,కె లావణ్య , సరోజనీ ,కె ఈశ్వరరావు , సితయ్యరెడ్డి ,కె రామరావు ,ఎన్ ఈశ్వరరావు, ఎస్ రామరావు ,వి శ్రీను, ఆశోక్ , తారేకెష్, శేఖర్ , సురేష్, నరేష్ కుమార్ , రమణరెడ్డి, లక్ష్మి, నారయణరెడ్డి, అప్పలరెడ్డి, యల్లయ్యరెడ్డి, సింహాంద్రి, యువకలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా

: సిఐటియు

పాడేరు : కేంద్ర ప్రభుత్వం రోజు రోజుకు పెంచుతున్న డీజల్ ధరలను రద్దు చేయాలని ,. ఈరోజు హుకుంపేట లో ప్రదర్శన, రాస్తా రోకో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డీజల్ పై 200 శాతం పన్నులు వేస్తున్నదని పెట్రోల్,డీజల్ రేట్లు పెరుగుదల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్, డీజల్ ప్రైవేటు కంపినెల కొసం ధరలు విపరీతంగా పెంచు తున్నారు. ఈ కాలంలో పెట్రోల్,డీజల్ పన్నుల ద్వారా14 లక్షల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది ప్రభుత్వం కి, కొర్పొరేట్ కంపెనీలు కి 9 లక్షల కోట్ల రూపాయలు పన్నులు రద్దు చేసిందీ ఈ ప్రభుత్వం కార్మికులు, పేదలపై భారాలు మోపుతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెట్రోల్ ధరలపై ఆందోళనలు చేసిన బీజేపీ నేడు విపరీతంగా పెంచుతుంది అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని , ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీ పరం చేస్తున్నది బీజేపీ ప్రభుత్వం, ప్రజల ఆస్థి మోడీ టి అమ్మినట్లు ప్రభుత్వ కంపెనీలను అమ్ము తున్నారు. దేశభక్తి పేరుతో దేశద్రోహంకి పాల్పడు తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వి.లక్మనరావు, కొండలరావు, రామారావు, హైమవతి, కృష్ణారావు పాల్గొన్నారు.

28న 'ప్రైవేట్'తో ఇస్రో తొలి ప్రయోగం

షార్ నుంచి ఉదయం 10.24 గంటలకు నింగిలోకి పీఎస్ఎల్వీ సీ51

సూళ్లూరుపేట: ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో తొలి ప్రయోగానికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) రంగం సిద్ధంచేసింది. ఈ నెల 28న ఉ.10.24 గంటలకు ప్రయోగించనున్న పీఎస్ఎల్వీ సీ51తో తొలి అడుగు వేయనుంది. ఇందులో భాగంగా ఈ నెల 28న సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ సీ51 రాకెట్ ద్వారా దేశంలోని ప్రైవేట్ సంస్థలకు చెందిన ఐదు ఉపగ్రహాలు, 14 విదేశీ ఉపగ్రహాలను రోదసీలోకి పంపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 19 ఉపగ్రహాల్లో బ్రెజిల్‌కు చెందిన అమెజానియా---1 ప్రధాన ఉపగ్రహం కాగా.. అమెరికాకు చెందిన స్పేస్ బీస్ పేరుతో 12 ఉపగ్రహాలు, సాయ్-1 నానో కాంటాక్ట్-2 అనే ఒక ఉపగ్రహంతో పాటు యూని టీశాట్ పేరుతో మూడు యూనివర్సిటీ విద్యార్థులు తయారుచేసిన మూడు ఉపగ్రహాలు, సతీష్ ధవన్ శాట్, సింధునేత్ర అనే ఉపగ్రహాలను రోదసీలోకి పంపనున్నారు. కాగా, పీఎస్ఎల్వీ సీ51 రాకెట్‌కు అన్ని పరీక్షలను పూర్తిచేసి సిద్ధంచేశారు.

కణితి రోడ్డు వై జంక్షన్ వద్ద లారీ ఢీ కొని యువకుడు మృతి

గాజువాక : గాజువాక పోలీస్టేషన్ పరిధిలోని పాత కర్నవాని పాలెం, కణితి వై జంక్షన్ వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారి ఢీ కొన్న సంఘటన లో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే.. పాత కర్ణవానిపాలెం మీదుగా వెళ్తున్న లారీ (నెం.ఏపీ31 టి హెచ్ 8068) అటుగా వస్తున్న స్కూటీ నీ బలంగా ఢీకొంది. దీంతో స్కూటీ నడుపుతున్న వ్యక్తి కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు.

వెంటనే స్థానికుల సమాచారం మేరకు.. అక్కడకి చేరుకున్న గాజువాక పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి స్థానిక గాజువాకకి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చైల్డ్ కేర్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

శ్రీకాకుళం : చైల్డ్ కేర్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశించారు. జిల్లా బాలల రక్షణ కమిటీ సమావేశం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రదేశాల్లో రక్షించిన బాలలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. చిన్నారుల విద్యా పరిస్థితులు, హాజరు తదితర అంశాలను తరచూ పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. అవసరాలు ఉన్న చిన్నారులకు ఏ సమయంలో నైనా పూర్తి సహకారాన్ని అందించాలని స్పష్టం చేసారు. చైల్డ్ కేర్ కేంద్రాలు పక్కాగా నిర్వహించాలని, నిర్దేశించిన ప్రామాణికాలు విధిగా పాటించాలని ఆయన పేర్కొన్నారు. చిన్నారుల అంశం సున్నితమైనదని, ఎటువంటి తప్పులు లేకుండా కేంద్రాలు పనిచేయాలని స్పష్టం చేసారు. కేంద్రాలు వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వచ్చి వెళ్ళేవారిపై పర్యవేక్షణ అవసరమని అన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయని చైల్డ్ కేర్ కేంద్రాలను కొనసాగింపుకు అనుమతించమని ఆయన స్పష్టం చేసారు. ప్రతి చిన్నారికి ఆరోగ్య పరీక్షలు తరుచూ నిర్వహించాలని అన్నారు. అన్ని రిజిస్టర్ లు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. రక్షించిన పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని కలెక్టర్ అన్నారు. 1098 సేవలు ద్వారా తీసుకువచ్చిన చిన్నారులను విధిగా మహిళా ప్రాంగణంలోకి చేర్చుకోవాలని ఆయన స్పష్టం చేసారు. అభ్యంతరాలు వ్యక్తం చేస్తే చర్యలు చేపడతామని హెచ్చరించారు. రవాణా సదుపాయాలు కల్పించడంలో జాప్యం ఉండరాదని ఆయన తెలిపారు. స్టేట్ హోమ్ లో సామర్థ్యం పెంచాలని ఆయన ఆదేశించారు. జువెనైల్ కోర్టు ప్రధాన జడ్జి కె.రాణి మాట్లాడుతూ చిన్నారులకు చక్కని సలహాలు, సూచనలు ఇవ్వాలని, తద్వారా పాజిటివ్ దృక్పధం కలిగి ఉండగలరని అన్నారు. అటువంటి వాతావరణం కల్పించాలని సూచించారు. మంచి చెడులను విశదీకరించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పేర్కొన్నారు. జిల్లా బాలల రక్షణ అధికారి కె.వి.రమణ కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ 18 సంవత్సరాలలోపు వయస్సు గల బాలబాలికల రక్షణ ఇందులోకి వస్తుందన్నారు. జిల్లాలో 398 కేసులపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాగా 18 వాటికి శిక్షపడిందని చెప్పారు. 60 విచారణలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ వీరావల్ వంటి ప్రాంతాలకు వెళుతున్న చిన్నారులు ప్రమాదకర పరిస్థితులలో పనిచేస్తున్నట్లు వాటితో ముఖాముఖి మాట్లాడినప్పుడు తెలిసిందని చెప్పారు. జిల్లాలో 517 గ్రామ స్థాయి కమిటీలు, 11 పట్టణ స్థాయి కమిటీలు, 11 మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు.

జిల్లాలో 20 చైల్డ్ కేర్ కేంద్రాలు ఉన్నాయని, మొత్తం 315 మంది చిన్నారులు ఉన్నారని వివరించారు. చిన్నారులకు ఆధార్ చేయించాలని పేర్కొన్నారు.

పాత గాజువాక జంక్షన్ లో రాస్తారోకో

గాజువాక: ఓ పక్క ప్రభుత్వ సంస్థ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, మరోపక్క పెంచిన పెట్రోల్ రేట్ కు నిరసనగా అఖిలపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, మరియు (స్టూడెంట్స్ మార్చ్) ఎస్ ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ. ఐక్యమై స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం పాత గాజువాక జంక్షన్ రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ చేస్తున్న కార్య క్రమంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఎవడబ్బ సొమ్ముని ధారాదత్తం చేద్దాం అనుకుంటున్నారు అని పలువురు ఆందోళన లను వ్యక్తం చేశారు. భావి భారత పౌరుల జీవితల తో ఆడుకుంటే ఊరుకోమన్నారు. మా భూములు లాక్కొని మాకు ఉద్యోగాలు లేకుండా చేద్దామనుకుంటే ఖబర్దార్ మోడీ అని అన్నారు. మండే ఎండలగా పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన పెట్రోల్ ధరలు తగ్గించాలి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి అని డిమాండ్ చేశారు. జీవీఎంసీ 67వ వార్డు సిపిఎం కార్పొరేటర్ అభ్యర్థి కే.సంతోషం, 69వ వార్డు సిపిఎం కార్పొరేటర్ అభ్యర్థి జి. సుబ్బారావు , 71వ వార్డు సిపిఎం కార్పొరేటర్ అభ్యర్థి ఎం. రాంబాబు, రాజేంద్ర

ప్రసాద్, లోకేష్, సత్యనారాయణ, గొలగాని అప్పారావు, మహేష్, నాగరాజు, గణేష్, మీనాక్షి,మనీ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కరోనా పై నిర్లక్ష్యం వద్దు..

వివేకానంద సేవా సంస్థ మాస్కులు పంపిణీ..

విశాఖపట్నం : కరోనా మహ మ్మారిపై.. ఎవ్వరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని.. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. తిరిగి కరోనా మహమ్మారి విజృంభి స్తుండడంతో..ఈరోజు సంస్థ ఆవరణలో పెద్దఎత్తున మాస్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతూ ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు ధరిం చాలని, ఆరడుగుల బౌతిక దూరాన్ని తప్పనిసరిగా పాటించాలని ప్రతీ ఒక్కరికీ విజ్ఞప్తి చేశారు. భవాని, నాగమణి, సుజాత, రత్న, ఉమాదేవి, వెంకటి, సావిత్రి తదితర సంస్థ మహిళా సభ్యులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

38వ వార్డు లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

విశాఖపట్నం : 38 వ వార్డు లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చాల విస్తృత స్థాయిలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గోడి నరసింహాచారి, అభ్యర్థి గోడి విజయ లక్ష్మి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు అలాగే మహిళా నాయ కులు, మహిళా కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని ప్రతీ ఇంటికి వెళ్లి సైకిల్ గుర్తు పై తన అమూల్యమైన ఓటు ముద్రను వేసి గెలిపిం చాలని ప్రజల్ని కోరుతున్నారు.

31వ వార్డులో గడప గడపకు
తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి బాపు ఆనంద్ ప్రచారం

విశాఖపట్నం : కృష్ణ గార్డెన్స్ ఏరియాలో 31వ వార్డు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి బాపు ఆనంద్ గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.

వార్డు ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ, బాపు ఆనంద్ 10 సంవత్సరాల నుండి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు అందించి తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా కోరడం జరిగింది. వార్డు మహిళలు పూల మాలలు వేసి హారతులతో బ్రహ్మరథం పట్టారు. స్థానికులు స్పందించి రాబోవు జీవీఎంసీ కార్పొ రేషన్ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాపు ఆనంద్ మహిళలు స్పందించిన తీరు చూసి ఆనందం వ్యక్తం చేశారు.

వైయస్సార్‌సీపీ కార్పొరేట్ అభ్యర్థిని గెలిపించండి

ఓటర్లను కోరిన ఎంపీ, ఎమ్మెల్యే

విశాఖపట్నం : జివియంసి ఎన్నికల ప్రచారంలో భాగంగా 35వ వార్డులో పర్యటించిన గౌరవ లోక్‌సభ సభ్యులు ఎం.వి.వి సత్య నారాయణ అదే విధంగా దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ని వైసిపి నాయకులు కొణతాల శ్రీనివాస్ కలిసి శాలు వాతో సత్కరించడం, అలాగే జ్ఞాపికను బహూ కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కనకరెడ్డి, శ్యామ్ నౌషాద్ ఆదివిష్ణు యాసీన్ ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.

ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ కార్పొరేట్ అభ్యర్థిని గెలిపించ వలసినదిగా ఓటర్లను కోరడం జరిగింది.

శ్రీ రామపట్నం లో
ఘనంగా రామాలయం 5వ వార్షికోత్సవం

చోడవరం : చోడవరం పట్టణ శివారు శ్రీ రామ పట్నం గ్రామంలోని రామాలయం అయిదవ వార్షికోత్సవం శు క్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చ కులు వెంకటరమణ ఆధ్వ ర్యంలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారికి విశేష అలం కరణల, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరిపారు. గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీరాం పట్నం రామాలయంలో
వార్షికోత్సవ పూజలు చేస్తున్న భక్తులు

స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ప్రాపర్టీ షో ప్రారంభం

విశాఖపట్నం : 5 లక్షల కోట్ల గృహరుణాలు మంజూరు చేసిన ఒకే ఒక్క బ్యాంక్ భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యం లో 2021 సంవత్సరం విశాఖపట్నం లో మొట్టమొదటి ప్రాపర్టీ షో ఏర్పాటు చేయబడింది. విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎమ్.వీ.వీ. సత్యనారాయణ ఈ ప్రాపర్టీ షో ను ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్ లో ప్రారంభించారు. సుమారు 50 మంది బిల్డర్లు తమతమ వివిధ రకాల ప్రాపార్టీ లను ఇందులో ప్రదర్శిస్తున్నారు.26,27 మరియు 28 తారీఖుల లో మూడు రోజులు ఈ ప్రాపార్టీ షో జరుగుతుంది.ఉదయం 10 గంటనుంచి రాత్రి 10 గంటలవరకు తెరిచి ఉంటుంది. శ్రీ ఎమ్.వీ.వీ. సత్యనారాయణ గారు మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వారు కూలంకషంగా పరి శీలన జరిపిన తరువాతనే రుణాలు మంజూరు చేస్తారు కాబట్టి వినియోగ దారుల కు భవిష్యత్తులో కూడా ఎటువంటి న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం లేదు కాబట్టి ప్రజలు ఈ అవకాశం వినియోగించుకొని సొంతింటి కలను నిజం చేసుకోవాలని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా డి.జి.ఎమ్. చెప్పారు. కే.రంగరాజన్ మాట్లాడుతూ అత్యుత్తమ బిల్డర్లు మరియు అత్యుత్తమ బ్యాంక్ కలిసి ఏర్పాటు చేసిన ఈ ప్రాపర్టీ షో ను వినియోగించుకోవలసిందిగా కోరారు. వినియోగదారులు సైబర్ నేరాల గురించి తెలుసుకొని జాగ్రత్త వహించాలని ఓటిపి ని ఎవ్వరికీ చెప్పకూడదని చెప్పారు. ఈ సైబర్ నేరాలనుంచి తప్పించు కోవడానికి వినియోగదారు లందరు యోనో యాప్ ను వాడుకోవాలని ఆయన సూచించారు. స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా డిజిటల్ లావాదేవీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని అందుకు యోనో చాలా ఉపయోగ పడుతుతుందని తెలియ చేశారు. యోనో మీ మొబైల్ లో ఉంటే ఒక బ్యాంక్ శాఖ మీ దగ్గర వున్నట్లే అని ఆయన తెలిపారు.బ్యాంక్ కి వెళ్లకుండా లావాదేవీలు, షాప్ కు వెళ్లకుండా వస్తువుల కొనుగోళ్లు యోనో ద్వారా సాధ్యమని ఆయన తెలియ చేశారు. ఏ టి ఎమ్ కార్డు లేకుండా యోనో కాష్ ద్వారా ఏ టి ఎమ్ నుంచి సురక్షితంగా నగదు తీసుకోవచ్చని అందుకే అందరూ యోనో ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన తెలియచేసారు.రీజినల్ మేనేజర్లు, యూనియన్ అసోసియేషన్ నాయకులు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
సీట్లు అదనంగా పెంచాలి : ఎస్ఎఫ్ఐ

పాడేరు : ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పి.చిన్నరావు మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీట్లు పెంచాలి. దరఖాస్తు చేసుకున్న విద్యార్థు లందరికి డిగ్రీ ప్రవేశం కల్పించాలని,ఏజెన్సీలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఒక్కొక్క గ్రూప్ కు 30 సీట్లు మాత్రమే కేటాయించారని. కానీ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి అధిక సంఖ్యలో విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

కానీ ఒక్కొక్క గ్రూప్ కు 30 సీట్లు కేటాయించడం వలన ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు సీట్లు సరిపోక అనేక మంది విద్యార్థుల ఇబ్బందులు పడు తున్నారు. అలాగే విద్యార్థులు ఈ విద్య సంవత్సరం నష్టపోయే ప్రమాద ముంది. కావున దీనికి సంబం ధించిన యూనివర్సిటీ అధికారులు మరియు ఉన్నత అధికార్లు చొరవ తీసుకొని ఒక్కొక్క గ్రూప్ కు అదనంగా 30 సీట్లు పెంచి ప్రతి ఒక్క గిరిజన విద్యార్థికి డిగ్రీ ప్రవేశం కల్పిం చాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో విద్యా ర్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకట శివ, పాపారావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పరిశీలన

గొలుగొండ : మండలంలో పలు గ్రామ పంచాయితీలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పరిశీలించిన నర్సీపట్నం డివిజన్ గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలించారు. ముందుగా నాగాపురం, కేడీపేట, గొలుగొండ, పప్పుశెట్టిపాలెం, చీడిగుమ్మల ంచాయతీల్లో సందర్శించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎర్ర పాత్రుడు, వర్క్ ఇన్స్పెక్టర్ చిన్నయ్య నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసన్న, పంచాయతీల సర్పంచ్‌లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జివియంసి ఒకటి, రెండు నాలుగు వార్డ్‌లలో టీడీపీ ఎన్నికల ప్రచారం

భీమునిపట్నం : జీవీఎంసీ ఒకటవ వార్డ్ లో పరిధి లో టిడిపి ఎన్నికల ప్రచారం సీనియర్ నాయకులు నరవ రామారావు ఎస్సీ సెల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి పిట్టా శ్రీదేవి ఎన్నికల ప్రచారంనిర్వహించారు.శ్రీదేవి మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కార్పొరేటర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు హుదూద్ తుఫాను టైం లో విశాఖపట్నం వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు తొందరగా విశాఖపట్నాన్ని అన్ని సౌకర్యాలు తనకున్న విజన్ తో చేయగలిగారు వెంటనే కరెంటు ప్రజలకి అందుబాటులోకి తెచ్చా రని ఈరోజు జీవీఎంసీ కార్పొరేషన్ తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటే అభివృద్ధి పథంలో విశాఖపట్నం నడుస్తుంది స్టీల్ ప్లాంట్ ని మనం కాపాడుకోగలమని కార్పొరేషన్ నిధులతో విశాఖపట్నం ఇంకా అభివృద్ధి గా చేయగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఒకటవ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, ప్రధాన కార్యదర్శి రవ్వ వెంకటరావు ఉపాధ్యక్షుడు కోసూరు రాంబాబు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిలక నర్సింగ్ రావు సీనియర్ నాయకులు చంద్రమౌళి సరగడ నర్సింగ్ రావు, గరే జగన్నాథం కోశాధికారి తిరుపతి ప్రచార కమిటీ అధ్యక్షుడు రాజేష్ కార్యవర్గ సభ్యులు సాయి యూత్ అధ్యక్షుడు సదా నందం కార్యకర్తలు మహిళా నాయకులు పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ 2వార్డు లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మి, గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో బ్యాంక్ కాలనీ,ఎర్రోళ్ల తోట, యాత కుమ్మరపాలెం, ఒమ్మోలుమెట్ట, గొల్లలపాలెం, సంకురుబోతుకల్లాలు, ఎల్లా రమ్మగుడి రోడ్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమం. నిర్వహించారుఈ కార్యక్రమంలో 2వ వార్డ్ అధ్యక్షులు బడిగంటి నీలకంఠం, చోడిపిల్లి సాయి జయశంకర్, జగన్నాధ గణేష్ రెడ్డి, ఊళ్ళ దుర్గారావు, తెలుగు మహిళ రిక్క సత్యవతి, గాడుఆనంద్, డెక్కతి అప్పలరెడ్డి, సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అలాగే నాలుగవ వార్డ్ లో టిడిపి కోర్పరేట్ అభ్యర్థి గరికిన ఎల్లయ్య (కింగ్), కల్లివాని పాలెం ,కాపులుప్పాడ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో బి బంగారు రెడ్డి, రాధాకుమారి, వి.రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) ప్రకటన నెం. WDS29-Hazardious Waste Disposal-2020-21

పని పేరు: విశాఖపట్నం, డీజిల్ లోకోషెడ్ యొక్క ప్రమాద పూరిత వ్యర్థాల డిస్పోజల్ చేయుటను ఒక సంవత్సర కాలం నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹5,80,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు (1 సంవత్సరం)

(2) ప్రకటన నెం.WDS/29/Sand fill/2020-21R1

పని పేరు: జఖ్ఖించిన ఆలన (పాడిగానున్న నది ఇసుక సరఫరా చేయుట మరియు దానిని డీజీల్ లోకోషెడ్, విశాఖపట్నం వద్దనున్న డీజిల్ లోకో మోటివ్ ఇసుక పెట్టెలలో (బాక్సులలో) నింపుటను ఒక సంవత్సర కాలం నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹23,91,600/-,

పని పూర్తి చేయు కాలం: 12 నెలలు (1 సంవత్సరం)

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (రెండు టెండర్ల కొరకు) 24.03.2021 న 1500 గంటలకు.

పై ఇ-టెండరుకు సంబంధించిన ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in.

టెండరునకు ఏదైనా మార్పు/ సవరణ జరిగి చేయబడినదేమో తెలుసుకోనుటకు టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందు వెబ్‌సైట్‌ను మరొకసారి చూడవలసినదిగా విశ్వసనీయ టెండరు దారులకు సలహా ఇవ్వటమైనది.

అసిస్టెంట్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు (D), విశాఖపట్నం

PR-584/L/20-21

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) టెండరు ప్రకటన నెం. eT-WAT-TM-01-2021, తేదీ. 18.02.2021

పని పేరు: సెటిలైట్ డిపో/వాల్తేరు డివిజన్ వద్ద 05 కోచ్‌లను క్యాంపింగ్ కోచ్‌లుగా (వర్క్‌షాప్ కమ్ రెస్ట్ వ్యాన్) మార్పు చేయుట.

సుమారు పని విలువ: ₹ 87,92,838.70

(2) టెండరు ప్రకటన నెం. eT-WAT-TM-02-2021, తేదీ. 19.02.2021

పని పేరు: వాల్తేరు డివిజన్ నందు అరిగిపోయిన ట్యాంపింగ్ టూల్స్‌ను ఒరిజినల్ సైజుకు ఫ్లక్స్ కోర్డ్ వైరు బ్రాండు CPOA 517,1.6 MM వ్యాసం లేదా తత్ సమానమైనవి RDSO/లక్నో అనుమతించిన/సిఫారసు చేసినవి ఉపయోగిస్తూ రీకండీషనింగ్ చేయుట.

సుమారు పని విలువ: ₹42,05,237.44

పని పూర్తిచేయు కాలం: (ప.నెం. 1 కొరకు) 06 నెలలు, (ప.నెం. 2 కొరకు) 24 నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయం: 16.03.2021 న 1330 గంటలకు.

పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లుకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.

పై ఇ-టెండరుకు సంబంధించిన ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in.

టెండరునకు ఏదైనా మార్పు/ సవరణ జారీ చేయబడినదేమో తెలుసుకోనుటకు టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందు వెబ్‌సైట్‌ను మరొకసారి చూడవలసినదిగా విశ్వసనీయ టెండరు దారులకు సలహా ఇవ్వటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) కుర్దారోడ్

PR-583/L/20-21

విజయభాను సంపాదకీయం

కట్టడి అనివార్యం

ప్రజలకు తెలియాల్సిన అవసరమున్న విషయమే వార్త. దాన్ని తెలియజేయాల్సిన మీడియా తన బాధ్యత మరిస్తే, అత్యుత్సాహం ప్రదర్శిస్తే అది అనర్థానికి దారితీస్తుంది. ఈ మధ్య మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్‌కు చెందిన బీ ఫార్మసీ విద్యార్థిని విషయంలో మీడియా ఆర్భాటం, సోషల్ మీడియాలో సాగిన వికృత విన్యాసాలు చివరికి ఆమె ప్రాణాలను బలితీసుకున్నాయి. ఆ విద్యార్థిని చెప్పిన కిడ్నాప్ కథనం పోలీసుల దర్యాప్తులో కల్పితమని తేలటంతో ఆ ఉదంతానికి అంతటితో ముగింపు పలుకకుండా ముప్పేట దాడి మొదలైంది. ప్రధాన స్రవంతి మీడియా వరుస కథనాలతో ఊరేగింది. సోషల్ మీడియాకైతే పట్టాపగ్గాల్లేకుండా పోయాయి. ఎవరికి తోచినట్లు వారు కథలల్లారు, తీర్పులు చెప్పారు. వ్యక్తిత్వ హననానికి పూనుకొన్నారు. పర్యవసానం.. ఆ విద్యార్థిని ఆత్మహత్య. నిండుప్రాణాలను తీసుకునే దుస్థితికి ఒక మనిషిని నెట్టేయటం సామాజిక వికృతికి, అమానవీయతకు నిదర్శనం.

ఆధునిక సమాచార సాంకేతిక విప్లవం ప్రపంచాన్ని కుగ్రామం చేసింది. ప్రపంచాన్ని టీవీ, సోషల్ మీడియా నడిపించటమే కాదు, శాసించే దుస్థితి ఏర్పడింది. 72 కోట్ల స్మార్ట్‌ఫోన్లుండగా, 42 కోట్ల మంది మొబైల్ ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారు. వాట్సాప్, యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, ట్విటర్ ఖాతాల్లో నిత్యం కోట్ల మంది స్పందిస్తున్నారు. వీరు సగటున రోజుకు రెండున్నర గంటలు సామాజిక మాధ్యమాల్లో గడుపుతున్నారు. వాట్సాప్ వేదికగా ఆరు వేల కోట్ల సందేశాలు వెళుతున్నాయి. వీటిలో సాగుతున్న సమాచార మార్పిడిపై ఏ రకమైన నియంత్రణ లేకపోవటం అనేక అనర్థాలకు దారితీస్తున్నది. సామాజిక హింసకు హేతువవుతున్నది.

ఏ విషయంలోనైనా కచ్చితత్వం లోపిస్తే తప్పుడు సమాచారమవుతుంది. సంచలనాల కోసం వాస్తవానికి రంగులు పులిమి కొన్నిసార్లు వినోదం పంచవచ్చు. కానీ ఆ క్రీడ ఎవరి ప్రాణాలకైనా ముప్పు కలిగిస్తుందేమోనన్న కనీస స్పృహ మీడియాకు లోపించటం నేటి విషాదం. ముఖ్యంగా సున్నితమైన సామాజిక అంశాలు, లైంగికదాడి ఘటనల్లో బాధితుల వివరాలు గోప్యంగా ఉంచాలి. కానీ ఇవేవీ ఆచరిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. సంచలనాలు, బ్రేకింగ్స్, అందరికన్నా ముందుండాలనే అత్యుత్సాహం, అత్యాశలో నీతి నియమాలు లేకుండా పోతున్నాయి. రేటింగ్స్ పరుగులో ప్రజల బతుకులను పణంగా పెడుతున్న మీడియా తీరును కోర్టులు కూడా నిరసించిన సందర్భాలున్నాయి. ఈ మధ్య తప్పుడు సమాచారం (ఫేక్ న్యూస్) విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. స్వీయనియంత్రణ కరువైపోగా, కట్టడి కోసం కేంద్రం చర్యలు తీసుకోవాల్సి రావటం మీడియా దుస్థితికి నిదర్శనం. భావ ప్రకటనా స్వేచ్ఛమాటున సాగుతున్న విశృంఖలత్వాన్ని కట్టడి చేయాల్సిందే.

మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో అప్రమత్తంగా ఉండాలి

- సజావుగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు

- జిల్లా అదనపు ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య....

నర్సీపట్నం : మున్సిపల్ ఎన్నికల కు సంబంధించిన విధులలో ఉండే ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని అందరూ ఒకరినొకరు సమన్వయంతో పని చేసినప్పుడే విజయవంతం అవుతుందని జిల్లా అదనపు ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో జోనల్ అధికారులు, రూట్ అధికారులు , ఎలక్షన్ అధికారులు , అసిస్టెంట్ ఎలక్షన్ అధికారులు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీమ్, ఫ్లయింగ్ స్క్వాడ్ , ఎంసిసి టీమ్, ఉమెన్ ప్రొటెక్షన్ పోలీస్ టీమ్ లకు ఎన్నికల నిర్వహణ పై శిక్షణ అందించారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యం అని , వారికి కేటాయించిన విధులను తు.చ.తప్పకుండా ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించాల్సి ఉంటుందన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలు , మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, విధిగా అమలు అయ్యేలా చూడాలన్నారు.

ఎన్నికల అధికారులు ఎన్నికల విధివిధానాలపై పూర్తి అవగాహనతో ఉంటూ వారికి కేటాయించిన విధులను జాగ్రత్తగా నిర్వహించా లన్నారు.

పోలింగ్ మెటీరియల్ రూమ్ ను తనిఖీచేసిన జిల్లా అదనపు ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల కు సంబంధించిన మెటీరియల్ రూమ్ ను సబ్ కలెక్టర్ సందర్శించారు. ఎన్నికలకు అవసరమైన మెటీరియల్ సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు ను ఆదేశించారు.

ఫుడ్ టెక్నాలజీ రంగంలో

స్టార్టప్‌లకు అవకాశం

- గీతం జాతీయ సైన్స్ వారోత్సవాలలో ఐఐటి ప్రొఫెసర్

సాగర్‌నగర్ : కెమికల్ ఇంజనీరింగ్ నుంచి ఆవిర్భవించిన ఫుడ్ టెక్నాలజీ రంగం దేశంలో సరికొత్త స్టార్టప్ కంపెనీలకు ఊపిరిపోస్తోందని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్‌ఐ) మాజీ డైరక్టర్, ఐఐటి తిరుపతి కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె.రాఘువరావు పేర్కొన్నారు. ఫుడ్ ప్రొసెసింగ్ టెక్నాలజీలో పరిశోధనకు విస్తృత అవకాశాలు ఉన్నాయని అలాగే ప్రతి పరిశోధన ఫలితాన్ని స్టార్టప్ కంపెనీగా మార్చి ఉపాధి పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మైసూరులోని సిఎఫ్‌టిఆర్‌ఐలో తమ బృందం అభివృద్ధి చేసిన వివిధ సాంకేతిక ఉత్పత్తులను గూర్చి వివరించారు. భారతదేశంలో వివిధ ప్రాంతాల ప్రజలు వివిధ రకాల రుచులను, సంప్రదాయ వంటలను ఇష్టపడతారని ఈ కారణంగా పెద్ద ఎత్తున ఆయా ఆహార పదార్థాలను నాణ్యత ప్రమాణాలతో అందించడానికి ఫుడ్ ప్రొసెసింగ్ టెక్నాలజీ ఉపయోగపడు తుందన్నారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు అధ్యక్షత వహించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆంధ్ర కేసరి నగర్, నరేంద్ర నగర్ లో 53వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి అయిన నీరుకొండ దివాకర్ స్థానిక ప్రజలను కలిసి వార్డు సమస్య లు తెలుసుకుని, వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇస్తూ జనసేన సిద్ధాంతాలను ప్రజలకు తెలియచేస్తూ ఇంటింటి ప్రచారం చేయటం జరిగినది.
ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున జనసైనికులు వీర మహిళలు పాల్గొనటం జరిగినది.

72వ వార్డులో జనసైనికులతో ఆత్మీయ సమావేశం

గాజువాక: చినగంట్యాడ గ్రామంలో 72వ వార్డు జనసేన బలపర్చిన బీజేపి కార్పొరేటర్ అభ్యర్థి సిరసపల్లి నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఉత్తరాంధ్ర జనసేన ఇంచార్జ్ సుందరపు.విజయ్ కుమార్, జనసేన పి ఏ సి సభ్యులు, గాజువాక ఇంచార్జ్ కోన.తాతారావు, బీజేపి గాజువాక కోఆర్డినేటర్ కరణంరెడ్డి. నరసింగరావు ,ఉత్తరాంధ్ర జనసేన కోకన్వీనర్ గడసాల.అప్పారావు, 61వ వార్డు బీజేపి అధ్యక్షులు సిరసపల్లి సత్యనారాయణ, జనసేన నాయకులు శంకరరావు తదితరులు బారీగా జనసేన బీజేపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరసపల్లి .నూకరాజు మాట్లాడుతూ జనసేన బలపర్చిన బీజేపి అభ్యర్థి గా తనకు ఒక అవకాశం కల్పించి మార్చి 10వ తేదీన కమలం గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మన 72వ వార్డులో గల సమస్యలను , ముఖ్యంగా చినగంట్యాడను అన్నివిదాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తనను గెలుపిస్తే దేశ ప్రదాని మోదీ ,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నిజాయితీగా పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

శ్రీవారికి కానుకగా స్వర్ణ శంఖు చక్రాలు

తిరుమల: కలియుగ దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి తమిళనాడుకు చెందిన తంగదొరై స్వర్ణ శంఖు చక్రాలను కానుకగా అందించారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్‌కు అందజేశారు. అనంతరం తంగదొరై మాట్లాడుతూ.. తాను 50 ఏండ్లుగా తిరుమలలో స్వామివారిని దర్శించు కుంటున్నానని చెప్పారు. కరోనా సమయంలో శ్రీవారి దర్శనం నిలిపివేశారని, ఆ సమయంలో తాను అనారోగ్యానికి గుర య్యానని అన్నారు. ఆరోగ్యం కుదుటపడితే బంగారు శంఖుచక్రాలు సమర్పిస్తానని స్వామి వారికి మొక్కు కున్నాని తెలిపారు. దర్శనం ప్రారంభిం చిన తర్వాత ప్రతి వారం స్వామివారిని దర్శించుకుంటు న్నానని చెప్పారు.

బంగారు శంఖుచక్రాలు 3.50 కిలోల బరువు ఉన్నాయని, వాటి విలువ దాదాపు రూ.2 కోట్లు ఉంటుం దన్నారు.

సమీక్షం

భగవతత్వం

సృష్టిలో అణువణువునా
భగవంతుని చైతన్యం
అంతట తానే వుండడం
అంతా తనలో వుండడం
ఇదే పరమాత్వ తత్వం
అణుపరమాణుమయమైన సృష్టిలో
పరమాత్మ నాదమే మంత్రం
సకల శబ్దమయ జగత్తు
ప్రణవం నుండే ఆవిర్భావం
విశ్వలయతో సయోధ్యే జ్ఞానం
మోక్ష సాధనలో భక్తి
అత్యంత శ్రేష్ఠం, ఉన్నతం
పరమాత్మ పరిష్వంగం కొరకు
తపనయే జీవుని వేదన

...కవిత రచన
సి.ప్రతాప్

పంచాంగం

మాసం : మాఘ; తిథి: పూర్ణిమ మ.2.22; మఘ ఉ.11.56; వ.ఉ.7.38ల 9.10.

శనివారం 27-02-2021

a మేషం : అధికారులతో వీలైనంత క్లుప్తంగా సంభాషించడం క్షేమదాయకం. బ్యాంకు వ్యవహారాల్లో ధనం పట్ల, అపరిచితులతో మెళకువ అవసరం. కోల్పోయిన అవకాశం, వస్తువులు చేజిక్కించుకుంటారు. ప్రైవేట్ రంగాల్లో వారికి ఓర్పు, నేర్పు ఎంతో అసరం. బేకరి, తినుబండారాల వ్యాపారులకు లాభదాయకం.**b వృషభం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. రాజకీయనాయకులకు ప్రయాణాల్లో మెళకువ అవసరం. బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. ఆపద సమయంలో సన్నిహితులు అండగా నిలుస్తారు. ఆహార వ్యవహారాల్లో మెళ కువ అవసరం. సోదరీ, సోదరుల మధ్య అనురాగ వాత్సల్యాలు పొంద గలవు.**C మిథునం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయునప్పుడు ఏకాగ్రత అవసరం. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. నిరుద్యోగులకు ప్రముఖుల సహకారంతో సదవకాశాలు లభిస్తాయి. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండ టం మంచిది. **d కర్కాటకం** : ఖర్చులు పెరిగినా ఆర్థిక సంతృప్తి, ప్రయోజనం పొందుతారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది. స్త్రీలకు ప్రతి విషయంలో ఓర్పు, నేర్పు అవసరమని గమనించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. రాజకీయ రంగాల్లో వారు ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. **e సింహం** : ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. వస్త్ర, బంగారం, ఫ్యాన్సీ, మందులు, స్వీట్ షాపు వ్యాపారులకు పురోభివృద్ధి. విద్యార్థులకు అనుకోని చికాకులు ఎదురవుతాయి. రాజకీయాల్లో వారికి కార్యకర్తల వల్ల ఇబ్బందులు తప్పవు. ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. **f కన్య** : మిత్రుల సహాయ సహకారాలు అందించడం వలన కొన్ని సమస్యలకు పరిష్కారమార్గం కానరాగలదు. ఇతరుల కారణంగా మీ పనులు, కార్యక్రమాలు వాయిదా పడటంతో నిరుత్సాహం తప్పదు. మీ మాటకు కుటుంబంలో విలువ పెరుగుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు చోటుచేసుకుంటాయి.**g తుల** : కుటుంబ సమస్యలు, ఆర్థిక వ్యవహారాల పట్ల శ్రద్ధ వహిస్తారు. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. పత్రికా, ప్రైవేట్ రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. బంధువుల రాకతో మానసిక ఆందోళన తప్పదు. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. **h వృశ్చికం** : ఆపరిష్కృతమై మీ సమస్యలు పరిష్కార దిశగా పయనిస్తాయి. రాబడికి మించి ఖర్చులు అధికమవుతాయి. ప్రము ఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. సాంఘిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు.**i ధనుస్సు** :ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఉద్యోగస్తులు పై అధికారులకు వివరణ ఇచ్చు కోవలసిన పరిస్థితులు నెలకొంటాయి. పెద్దల సలహాలను పాటించి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. వ్యాపారాభివృద్ధికి చేయు కృషి సత్ఫలితాలను ఇస్తుంది. ధనం చేతిలో నిలబడటం కష్టం కావచ్చు.**j మకరం** :ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికా కులు అధికమవుతాయి. వాతావరణంలోని మార్పులు వల్ల మీ పనులు వాయిదా పడతాయి. పని పట్ల మరింత శ్రద్ధ, ఏకాగ్రత అవసరం. స్త్రీలకు అలం కారాలు, విలాసవస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. మీ కళత్ర మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికి బాగా శ్రమిస్తారు. **k కుంభం** : కొత్త అనుభవం ఎదురైనందుకు ఆనందించండి, వాహనం అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరుతుంది. విద్యార్థులకు మిత్ర బృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.**L మీనం** : వ్యాపా రాలు మరింతగా పుంజు కుంటాయి. గృహానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసి వస్తుంది.

లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంతాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూల తోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణు చిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది.

దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

స్వామి జోలికొస్తే ఖబడ్దార్

- చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- న్యాయవాది మళ్ళ తులసిరామ్

విశాఖపట్నం : రాజశ్యామల అమ్మ వారు కొలువైన విశాఖ శ్రీ శారదా పీఠం పైనా, స్వరూపా నందేంద్ర సర స్వతీ మహస్వామి పైనా దుష్ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు చేపడతామని న్యాయవాది మళ్ళ తులసిరామ్ హెచ్చరించారు. లోక కల్యాణం కోసం నిత్యం యజ్ఞ యగా దులు నిర్వహిస్తూ, సమాజ హితం కోరుకునే స్వామిపై వ్యకిగత ఆరోప ణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో పీఠం ప్రాముఖ్యత దేశమంతా విస్తరించడం కొంతమందికి కంటగింపుగా మారిందని విమర్శిం చారు. విశాఖ శ్రీ శారదా పీఠం రాజకీయాలకు అతీతమైనదని, సాధారణ ప్రజలు కూడా నిస్సంకోచంగా స్వామిని దర్శించుకుంటా రని, చిన్ననాటి నుంచి తాను స్థానిక ప్రజలకు స్వామి చేస్తున్న సేవ కార్యక్రమాలు చూస్తూ పెరిగానని, ఆయనపై దుష్ప్రచారం చేయడం తగదని తులసిరామ్ అన్నారు. పీఠంపై గాని, స్వామివారి పై గాని ఎవరైనా, ఎంతటివారైనా లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రేటర్ విశాఖ 90వ వార్డులో
ప్రసాదురెడ్డి ప్రచార హోరు

గోపాలపట్నం : గ్రేటర్ విశాఖపట్నం 90వ వార్డులో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి ప్రసాద్ రెడ్డి తన ప్రచార జోరు పెంచారు. వార్డు పరిధిలో పైడిమాంబ కోలనీలో గడప గడపకు తిరిగి ప్రభుత్వ పధకాలను తెలియజేస్తూ విజ్ఞతతో ఆలోచించి ఫ్యాను గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి గెలిపించవలసిందిగా కోరారు కార్యక్రమంలో చుక్కయామిని ఆల్ఫాకృష్ణ, చిన్నతల్లి, జగ్గారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు ఖండన

విశాఖపట్నం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలని వామపక్ష పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా విశాఖ మద్దిలపాలెంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వామపక్ష పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులను, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం విశాఖ జిల్లా, నగర కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.కేంద్ర బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తామనడం దుర్మార్గం. విశాఖ స్టీల్‌ప్లాంట్ దక్షిణ కొరియాకి చెందిన పోస్కో కంపెనీకి కారుచౌకగా అమ్మాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలి. ఎన్నో త్యాగాలు, పోరాటాలు, 32 మంది ప్రాణాల త్యాగతంతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని చూస్తే సహించేదిలేదని హెచ్చరిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరిస్తామని బహిరంగా ప్రకటిస్తుంటే దానికి లోపాయకారిగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం అత్యంత హేయమైన చర్య. ఒకవైపున రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ఉద్యమానికి మద్ధతు తెలుపుతూనే మరో వైపున స్టీల్ పరిరక్షణ ఉద్యమకారులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని చూస్తే రాష్ట్ర అధికార వైసిపి ద్వంద్వ వైఖరి స్పష్టమౌతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ఆంధ్ర రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

కరోనా సెలవుల పేరిట తప్పుడు సందేశం సృష్టికర్తను శిక్షించండి

- సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం

విశాఖపట్నం : మన రాష్ట్రంలో కరోనా కేసులు ప్రబలుతున్న దృష్ట్యా మార్చి ఒకటో తేదీ నుండి మే నాలుగో తేదీ వరకు పాఠ శాలలకు సెలవులు ప్రకటిస్తున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి,విద్యాశాఖ మంత్రి ఆదిమూలం సురేష్ ల సంతకాలతోను, ఫోటోలతో కూడిన ఉత్తర్వులు సృష్టించి సోషల్ మీడియాలోకి పంపించిన వార్త వైరల్ అవ్వడమే కాకుండా భయ భ్రాంతులకు గురిచేసేలా ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించిన మొట్ట మొదటి సృష్టి కర్త వ్యక్తిని సైబర్ క్రైమ్ చట్టం అనుసరించి తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించేలా పోలీసులు,ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గురు వారం సాయంత్రం నుండి ఈ సెలవుల నకిలీ ఉత్తర్వుల వల్ల రాష్ట్రంలోని తల్లిదండ్రుల్లోను, విద్యార్థుల్లోను, పాఠశాలల యాజ మాన్యాలలోనూ కరోనా వ్యాధి ఉధృతరూపం దాలుస్తూ ప్రత్యక్ష అర్థం వచ్చేలా ఈ ఉత్తర్వులు సృష్టించడం వల్ల నైరాశ్యం,అభద్రతా భావం, భయం ఆందోళనలు నెల కొన్నాయని అన్నారు,ప్రభుత్వ ఉత్త ర్వులను వెలువరిస్తే ఓ నమూనా, పద్ధతి ప్రకారం వెలువడ తాయి తప్ప ఇలా ఫోటో ఫ్రేమింగ్ విధానంలో కాదన్నారు,ఈ ఉత్తర్వులు పై విద్యా శాఖాధికారులను సంప్రదించగా అటువంటి ఆదేశాలు తమకు ఏవీ అందలేదని అన్నారన్నారు,ఈ వార్తను సోషల్ మీడియాలో పంపిన మొట్టమొదటి వ్యక్తులను తక్షణమే కఠినంగా శిక్షించాలని తమ ఫోరం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు,

వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకే ప్రాధాన్యం..

స్థానికుడ్ని... మీ అందరి సేవకుడ్ని.. 31వ వార్డు ప్రచారంలో టీడీపీ అభ్యర్థి వానపల్లి రవికుమార్

విశాఖపట్నం : జీవీఎంసీ 31 వ వార్డు టీడీపీ అభ్యర్థి వానపల్లి రవికుమార్ ప్రచారంలో దూకుడు పెంచారు. వార్డు పరిసర ప్రాంతాలో శుక్రవారం ప్రచారం ముమ్మరం చేశారు. స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రచారం సాగుతోంది. వార్డు పరిధిలో పర్యటిస్తున్న తరుణంలో గుర్తిస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు రాసుకుంటు న్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు వానపల్లి రవికుమార్. 31 వ వార్డు పరిధిలో సూర్యభాగ్, మెలోడీ థియేటర్, పోలీస్ బ్యారేక్స్, శివాలయం వీధి, డాల్ఫిన్ జంక్షన్, లీలా మహల్ థియేటర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. టీ దుకాణంలో టీ కాచి అందరికీ పంచారు. మహిళలు హారతులు పట్టి రవికుమార్ అభ్యర్థిత్వాన్ని ఆహ్వానిస్తున్నారు. మార్చి 10 న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, గెలుపొందిన తరువాత చేసే అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. వార్డు ప్రజలనుంచి విశేష ఆదరణ వానపల్లి రవికుమార్ కు లభిస్తోంది. ప్రచారంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, నేతలు జక్కన వెంకట్రావు, సూర్యభాగ్ యూత్ భాస్కర్ రావు, జగ్గా, మలేష్, బుజ్జి, మహేష్, బాలాజీ, అప్పారావు, కనకరాజు, నాని, శ్రీను, నరేష్ లతో పాటు స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

జివియంసి రెండు మూడో వార్డులలో
వైసీపీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారం

భీమునిపట్నం : జివియంసి మూడో వార్డు గొల్ల వీధి లో, వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి మైలపల్లి భారతి షణ్ముఖ రావు గొల్ల వీధి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వై స్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు మరియు సంక్షేమ పథకాలు,. అదే విధంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గురించి, తను కార్పొరేటర్గా గెలిచి నట్లయితే నవ నిర్మాణాలతో భీమిలిని అభివృద్ధి పథంలో లోనికి తీసుకు వెళ్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ స్థానిక నాయకులు పాసి స్వర్ణలత, దుర్గారెడ్డి, గుండాసు. మధు నాయుడు, సత్తిబాబు, ఎచ్చర్ల. హరి, ప్రగఢ చంటి,పాసి మధు, మరియు కార్యకర్తలు, మహిళలు, యువతీ యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

అలాగే జీవి ఎం సి భీమిలి జోన్. రెండవ వార్డు నమ్మి వాని పేట గ్రామం లో వార్డు అధ్యక్షులు గడిదీసి సూరి బాబు, కొయ్య రాంబాబు, నమ్మి గోపి ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన 2వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని శిల్లా సరళా రాణి కరుణాకర్ రెడ్డి .మరియు సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, పట్టన ప్రధాన కార్యదర్శి జీరు వెంకట్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

84వ వార్డులో గడప గడపకి వైసీపీ ప్రచారం

అనకాపల్లి : జీవీఎంసీ 84 వ వార్డు గడప గడపకి వైసీపీ ప్రచారం శుక్రవారం కార్పొరేటర్ అభ్యర్థి పలకా యశోద. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలకా రవి.తో కలిసి నిర్వహించారు. మల్లవరపు వారి వీధి. జంపవారి వీధి. పప్పులవీధి మీదుగా ఇంటింటి ప్రచారం సాగింది. జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభించింది. మహిళలు అడుగడుగునా హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కార్పొరేటర్ అభ్యర్థిపలకా యశోద ఫ్యాన్ గుర్తు పైఓటు వేయాలని ప్రజలను కోరారు.ఆర్యవైశ్య లక్ష్మణరావు. నుదుడంపాటి తాతాజీ. కడిమి శెట్టి సతీష్. పబ్బతి వెంకట రాజు. మొగలపల్లి సుబ్బారావు, మద్దుల వేణు కుమార్. శ్రీదరాల మనోజ్, జంప బాబ్జి. కటకం కృష్ణ రావు. మాధవ్. పట్నాల రఘు.తదితరులు పాల్గొన్నారు.

పురిటి నొప్పులు ఆరక ముందే బాలింత మృతి

కొయ్యూరు : కొయ్యూరు మండలం బకులురు పంచాయతీ అంకంపాలెంలో గ్రామానికి చెందిన మాతే పద్మ గురువారం రాత్రి పురిటి నొప్పులతో బాధపడుతూ ప్రసవం జరిగిన తర్వాత బిడ్డను చూడకముందే మృతి చెందిన సంఘటన తీవ్రంగా కలచి వేసింది. బాలింత మృతి చెందినట్లు గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు అందరూ విచారంలో మునిగిపోయారు. మాతె పద్మ మొదటి కాన్పు ప్రసవం బాగానే జరిగింది. రెండో కాన్పు సమయంలో బాలింత మృతి చెందింది. కంఠారం పిహెచ్‌సి పరిధిలో ఉన్న ఈ గ్రామానికి సిబ్బంది తరచూ గర్భిణీలకు తగు సూచనలు సలహాలు ఇవ్వవలసిన బాధ్యత ఉన్న సిబ్బంది తూతుమంత్రంగా గ్రామంలో విధులకు హాజరవుతూ ఉండటంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సిబ్బంది సరైన సమయంలో వైద్య సేవలు అందించడం కోసం వైద్య సిబ్బంది సూచనలు చేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు.

వ్యక్తత్వ వికాసం పై సదస్సు

భీమునిపట్నం : అవంతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం చదువుచున్న విద్యార్థులకు శు క్రవారం వ్యక్తత్వ వికాసం పై సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జే ఎన్ టి యు ప్రిన్సిపాల్ డైరెక్టర్ డాక్టర్ కె వి ఎస్ జీ మురళి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతో తాక్కాలిక ఆలోచ న సృజనాత్మక త ప్రేరణ వంటి కీలక అంశాలపై మరియు భవిష్యత్ ప్రణాళిక పై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎన్ వి గణేష్ , డైరెక్టర్ ఎ చంద్రశేఖర్, చందు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

తన వార్డు ప్రజల ఆనందం కంటే

ఏది నాకు ముఖ్యం కాదు

జివియంసి 32వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కందుల నాగరాజు

విశాఖపట్నం : తన వార్డు ప్రజల ఆనందం కంటే ఏది ముఖ్యం కాదని జీవీఎంసీ 32 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కందుల నాగరాజు పునరుద్ఘాటించారు..

శుక్రవారం వార్డులో ప్రచారం నిర్వహించిన నాగరాజుకు ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఏ సమస్య ఎదురైనా వెంటనే పరిష్కరిస్తానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. స్థానికుడినైన తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అధికారం కోసం పాటీ చేయట్లేదని,ప్రజలకు మరింతగా సేవచెయ్యవచ్చేనదే తన లక్ష్యమన్నారు.

లాక్ డౌన్ సమయంలో ప్రతీ ఇంటికి తిరిగి నిత్యావసరాలు అందచేసిన విషయాన్ని గుర్తుచేశారు.వార్డు ప్రజల వద్దనుంచి లభించే ఆదరణ పట్ల తనకు ఎంతో సంతోషంగా ఉందని నాగరాజు తెలిపారు.

గతంలో ఎప్పుడూ లేని విధంగా ఫ్యాక్టరీ కార్మికులకు గుర్తింపు యూనియన్ న్యాయం చేసింది

- వేలాది మంది రైతులు, కార్మికులకు అన్నం పెట్టే ఫ్యాక్టరీ పై రాజకీయమా... తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై గుర్తింపు యూనియన్ నాయకులు మండిపాటు

- తప్పు చేస్తే నిలదీయండి - గోవాడసుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు

చోడవరం : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ పనిచేస్తున్న కార్మికుల శ్రేయస్సు కు గతంలో ఎప్పుడూ లేని విధంగా షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ పని చేసి కార్మికులకు న్యాయం చేసిందని, వేలాది మంది రైతులు, కార్మికుల కు అన్నం పెట్టే షుగర్ ఫ్యాక్టరీ పై కొందరు పనిగట్టుకొని లేనిపోనివి అంటూ బురద జల్లుతూ రాజకీయం చేస్తున్నారని షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబు, శరగడం రాము నాయుడు అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో శుక్రవారం కార్మికుల తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రామునాయుడు మాట్లాడుతూ తమ హయాంలో పర్మనెంట్ కార్మికులు, ఎం ఆర్ కార్మికులు, డైలీ వేజ్, వోచర్ పేమెంట్ కార్మికులకు జీతాలు పెంచడంతోపాటు బోనస్, గ్రాట్యుటీ సకాలంలో అందిస్తున్నామన్నారు. ఇవే కాకుండా దీర్ఘకాలిక సమస్యల పైన ఎన్ ఎం ఆర్, వోచర్ పేమెంట్ కార్మికులను రెగ్యులర్ చేయడం, పర్మనెంట్ కార్మికులకు వెజ్ బోర్డ్ లాంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాము అన్నారు. కార్మికుల రిటైర్మెంట్కు 58 సంవత్సరాల వయోపరిమితిని 60 సంవత్సరాలకు చేయడం జరిగిందని, వోచర్ పేమెంట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించాలని, ఓల్డ్ కాంట్రాక్ట్ కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందిని పర్మనెంట్ చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తో కలిసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

కార్మికుల శ్రేయస్సుకోసం పని చేస్తున్న తమపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, కొందరు రాజకీయాలు చేస్తున్నారని, నిజంగా వారు చేసిన ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ చేశారు. సక్రమంగా తిరుగుతున్న ఫ్యాక్టరీకి అవాంతరాలు సృష్టించేందుకు క్యారియర్ లో

ఫ్యాక్టరీ క్యారియర్ లో గుర్తుతెలియని వ్యక్తులు వేసిన ఇనుప రాడులను కార్మికులకు చూపెడుతున్న యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు

ఫ్యాక్టరీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు

ఇనుప రాడ్లు వేసి ఫ్యాక్టరీ క్రషింగ్ ఆగిపోయేలా చేశారని, ఇలాంటి నీచ పనులు చేసి, లక్షలాది మంది ఆధారపడి న ఫ్యాక్టరీకి నష్టం కలిగించవద్దని హితవు పలికారు. ఫ్యాక్టరీ యూనియన్ కు ఏ పార్టీలు లేవని, అధికారంలో ఏ పార్టీ ఉంటే కార్మికుల శ్రేయస్సుకోసం ఆ పార్టీ నాయకుల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చూపిన చొరవతో ఫ్యాక్టరీ ఎంత నష్టాల్లో ఉన్న రైతులు, కార్మికులకు పేమెంట్లు చేయగలుగుతున్నాము అని, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ధర్మశ్రీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల పెంపుదలకు నిరసనగా రాస్తారోకో

పెద్దాపురం : కేంద్రప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుదలను ఉపసహరించుకోవాలని కోరుతూ ఆలిండియా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ కృష్ణుడు గుడి సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపైన కక్షగట్టిందని ప్రతిరోజు డీజిల్, పెట్రోల్,గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతుందని అన్నారు.

పెట్రోల్ ధరలు లీటరు 35 కి ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన బీజేపీ ఇప్పుడు సెంచరీ దాటించేసిందని అన్నారు. పెట్రోల్ కన్నా డీజిల్ ధరలు ఎక్కువ అవ్వడం బిజెపిలోనే జరిగిందని అన్నారు. జిఎస్.టి ద్వారా పన్నులు వసూళ్ళు చేస్తున్నామని ప్రకటించుకున్న బీజేపీ పెట్రోల్ డీజిల్ ను ఎందుకు జిఎస్.టి పరిధిలోకి తేలేదని ప్రశ్నించారు. ధరల పెంపుదలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునుచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు, ఎస్.శ్రీనివాస్, లోడు ఆటో యూనియన్ నాయకులు ముమ్మన్న ప్రకాష్, చందర రాంబాబు, దేవత రాంబాబు, గడిగట్ల అప్పారావు, గంట శ్రీను, చక్ర సన్యాసిరావు మహిళాసంఘం నాయకులు కూని రెడ్డి అరుణ, రొంగల సుబ్బలక్ష్మి ప్రజానాట్యమండలి నాయకులు కేదారి నాగు, డి.సత్యనారాయణ, ఆర్.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి : సీపీఎం నాయకులు

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈసందర్భంగా అనంతగిరి సిపిఎం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి దీసరి గంగరాజు టోకురు పంచాయతీ సర్పంచ్ కిల్లో. మోస్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ గేస్ సెంచరీలు వైపుకు పరిగెటిస్తూ నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులపై భారం మోపుతు ప్రభుత్వం రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చాలా దుర్మా ర్గం ప్రభుత్వం రంగ సంస్థలు లాభాల్లో నడుస్తున్న వాటిని ఏదో కారణం చూపి ఆధానీ అంబానీ లకు కట్టబెటడం చాలా అన్యా యం పెట్రోల్ డీజిల్ గేస్ పెంచ డం వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరుగు తున్నాయి సామాన్య ప్రజలపై భారాలు పడుతున్నాయి. ఇప్పటికి అయినా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి మార్చుకోవాలని హెచ్చరించడం జరుగుతోంది. రానున్న కాలంలో బీజేపీ పార్టీకి రాష్ట్రంలో దేశం చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో అనంతగిరి పంచాయతీ సర్పంచ్ సోమేల. రూతు వార్డు సభ్యులు జన్ని. సుబ్బారావు. సిపిఎం నాయకులు సోమేల. నాగులు అనంతగిరి వైస్ సర్పంచ్ పాంగి. అర్జున్. మద్దతుగా చిట్టం. భీమన్న. జన్ని. చిట్టిబాబు కార్య కర్తలు పాల్గొన్నారు.

మా మద్దతు మీకే అంటున్న కాపు సంఘం

గోపాళపట్నం : గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ ఎన్నికలలో 91,92 వార్డుల నుంచి పోటీ చేస్తున్న వైఎస్ఆర్సిపి అభ్యర్థు లకే మా మద్దతు అంటూ గోపాళపట్నం కాపుసంఘం ప్రతి నిధులు హామి ఇచ్చారు విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరా భాస్కరరావు ని కలిసి కాపు సంఘం నాయకులు తమ మద్దతును తెలిపారు.

వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆల యంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు, సప్తపతి పారా యణములు నిర్వహించారు. 11 గంటలకు పూర్ణాహుతి గావించారు. పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ, చిట్టెం నగేష్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు మరియు ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్థ, ప్రసాదములు అందజేశారు.

నేడు ముత్యాలమ్మపాలెం మాధవీస్వామి తీర్థం

ఎటువంటి అవాంఛనీయ సంఘనటలు జరగకుండా ఏర్పాట్లు పూర్తి

పరవాడ సిఐ ఉమామహేశ్వరరావు

పరవాడ : పరవాడ మండలము ముత్యాలమ్మపాలెం గ్రామంలో గల మాదవీస్వామి తీర్థం నేడు అంగరంఘ వైభవంగా నిర్వహించడానికి కమిటి వారు ఏర్పాట్లు పూర్తి చేశారు. అక్కడ ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బారీ పోలీసు బందోబస్తో ఏర్పాటు చేశామని అన్నారు.

భక్తులు సౌకర్యార్థం విశాఖపట్నము నుండి ముత్యాలమ్మపాలెం మరియు అనకాపల్లీ నుండి ముత్యాలమ్మపాలెం ప్రత్యేకమైన బస్సులును ఏర్పాటు చేశామన్నారు.

సముద్ర తీరంలో పుణ్యస్నానాలు అచరించే సమయంలో ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్ళును ఏర్పాటు చేశా మన్నారు. పౌర్ణమి సందర్భంగా కెరటాలు తాకిడి ఉదృత్తంగా ఉంటుంది అని ఈ సమ యంలో భక్తులు జాగ్రత్తలు తీసుకోని సముద్ర స్నానాలు అచరించాలనీ పరవాడ సిఐ ఉమా మహే శ్వరరావు కోరారు.

80వ వార్డు వైసీపీ ప్రచార పర్యటనలో

కొణతాల భాస్కర్‌కు ఘనస్వాగతం

అనకాపల్లి : 80వ వార్డ్ వైస్సార్సీపీ ప్రచార పర్యటనలో కొణతాల భాస్కరరావు కి ఘనస్వాగతం లభించింది. ప్రజలు రానున్న జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో వైస్సార్సీపీ నుంచి 80వ వార్డ్ కార్పొరేటర్ బరిలో ఉన్న కొణతాల భాస్కరరావు సతీమణి శ్రీమతి కొణతాల నీలిమను భారీ మెజారిటీతో గెలిపించాలని వైస్సార్సీపీ నాయకులు కె. ఎమ్. నాయుడు మిత్రబృందం ఆధ్వర్యంలో సత్తమ్మ తల్లీ గుడినుండి గడప గడపకి ప్రచార కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రజల ఆధరాభిమానాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని ప్రతిచోటా ఘనస్వాగతాలు పలుకుతున్న మీకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలనని అన్నారు నా భార్య నీలిమని 80వ వార్డ్ నుంచి వైస్సార్సీపీ కార్పొరేటర్గా బారీ మెజారిటీతో గెలిపించమని అభివాదం చేస్తూ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు పీలా శ్రీనివాసరావు, కాండ్రేగుల శ్రీరామ్,కోరుబిల్లి ఆరుద్ర, కోరుబిల్లి పరి,కర్రి అప్పాజీ,మద్దాల శివనాయుడు, పెంటకోట అప్పలనాయుడు, పెంటకోట రాజా, పెంటకోట సాగర్, కాండ్రేగుల కిషోర్,పాలిమేర మణి,దాడి త్రినాధ్, కాండ్రేగుల రాము, పెంటకోట సన్యాసినాయుడు, మద్దాల సురేష్, కొణతాల మహాలక్ష్మి ప్రసాద్, బుద్ద రమణాజీ,వేగి త్రినాధ్,కర్రి రుద్రి, వాసుపల్లి తాతీలు, చదరం పరమేశ్వరరావు,విల్లూరి శేఖర్, విల్లూరి సంతోష్, కొణతాల చందు,పెంటకోట సునీల్, ఆళ్ళ చంటి మరియు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

73 వ వార్డులో

వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభం

గాజువాక : పైడిమాంభ కాలనీలో 73వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిని భూపతిరాజు సుజాత ఏర్పాటు చేసిన పార్టీ కార్యా లయాన్ని గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి గారు ముఖ్య అతిధిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిని కార్పొరేటర్‌గా గెలిపిస్తే సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందు తాయని, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ప్రతీ ఒక్కరు మార్చి పదిన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భూపతిరాజు సుజాతమ్మను భారీ మెజార్టీతో గెలిపించి తనకు గిఫ్ట్ గా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ రెడ్డి జగన్నాథం, నంబూరి విశ్వనాథ రాజు, ఆలీ, సాల్మన్ రాజు, తుంపా లశీను, డేవిడ్ రాజు, శ్యామ్, ఆవుపాటిశంకర్, డొంప పెంటారావు, బొట్ట సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వాహనం వద్ద మాస్కులు పంపిణీ

సింహాచలం : కరోనా వైరస్ సెకండ్ వేవ్ ను దృష్టిలో ఉంచుకొని విశాఖపట్నం జిల్లా 98వ వార్డు సింహాచలం పరిధి విజినిగిరి పాలెం గ్రామంలో ప్రజా పంపిణీ వాహనం వద్ద ప్రపంచ మానవ హక్కుల మండలి కోస్తాంధ్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ విజినిగిరి బాలభానుమూర్తి ఆధ్వర్యంలో రేషన్ సరుకుల కోసం క్యూ ఉన్న ప్రజలకు ఉచితంగా మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలభానుమూర్తి మాట్లాతూ తమిళనాడు మరియు మహారాష్ట్రతోపాటు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజుకు సుమారు 30 వేల మందికి కరోనా పరీక్షలు నిర్వహిస్తుండగా అందులో సుమారు 80 మందికి పాజిటివ్ కేసులు, అలాగే తెలంగాణ రాష్ట్రంలో రోజుకు సుమారు 150 పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయని ప్రజలు సామాజిక బాధ్యత వహిస్తూ మాస్కులు ధరించి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

జాయింట్ కలెక్టర్ కీర్తి చేకూరి

కాకినాడ : ఆరోగ్యశ్రీ జిల్లా క్రమ శిక్షణ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జరిగినది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆరోగ్యశ్రీ ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు.వీటిలో జిఎస్ ఎల్ ఆసుపత్రి,రాజానగరం,అపోలో ఆసుపత్రి,కాకినాడ వారికీ వారు రోగుల వద్ద నుండి తీసుకొన్న సొమ్మునకు పది రెట్లు అపరాధ రుసుము వసూలు చేయమని జిల్లా కోఆర్డినేటర్ ఆరోగ్యశ్రీ డా.పి.రాధా కృష్ణను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ గుర్తింపు పొందిన ఆసుపత్రుల వారు నిబంధనలకు లోబడి పనిచేయాలని ఎవరైనా అతిక్రమించినచో కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.ఈ సమావేశంలో డా.రమేష్ కిషోర్, జిల్లా కోఆర్డినేటర్, ఆసుపత్రుల సేవలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా. గౌరీశ్వరరావు, డా.అర్. మహా లక్ష్మి, కె.నవీన్,జిల్లా మేనేజర్, ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

మానసికంగా ధృఢంగా ఉండాలి

కోవిడ్ సమయంలో అందించిన సేవలు నిరుపమానం

ఫీల్ గుడ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

ఏయూ : ఏఎంసి ప్రిన్సిపాల్ ఆచార్య పి.వి సుధాకర్ సమాజంలో ప్రతీ వ్యక్తి మానసికంగా దృఢంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వి సుధాకర్ అన్నారు. ఏయూ సైకాలజీ విభాగంలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సైకోమెట్రిక్ ఎక్స్పోను ఆయన ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ 19 సమయంలో సేవలు అందించిన ఫ్రంట్ లైన్ వారియరకు ఉపయుక్తంగా ఈ మూడు రోజుల కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు. దేశ, రాష్ట్ర నాయకత్వం సమర్థవంతంగా పనిచేయడంతో కోవిడ్ ను విజయవంతంగా ఎదుర్కోగలిగా మన్నారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఎదురవుతున్న వత్తిడిని అధిగమించే ప్రయత్నం చేయాలన్నారు. ఈ జివిఎంసి సిఎంఓ డాక్టర్ శాస్త్రి మాట్లాడుతూ సమస్యను గుర్తించి, దానిని అధిగమించేప్రయత్నం జరగాలన్నారు. వత్తిడికి గురైన అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడటం నిత్యం గమనిస్తున్నామన్నారు. కోవిడ్ వేక్సినేషన్ పై అపోహలు వద్దన్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ మానసిక స్థిరత్వం ఎంతో అవసరమన్నారు. సమాజ ఉపయుక్తంగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తాయన్నారు. సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు మాట్లాడుతూ కోవిడ్ వంటి విపత్తు సమయాలలో ప్రతీ వ్యక్తి మానసిక వత్తిడికి లోనయ్యాడన్నారు. దీనిని సులభంగా అధిగమించే విధానాలను తాము తెలియజేస్తామన్నారు.

ముఖ్యంగా వైద్య, పారిశుధ్య, పోలీసు సిబ్బంది అందించిన సేవలు నిరుపమానన్నారు. ఈ సందర్భంగా ఆచార్య ఎం.వి.ఆర్ రాజు రచించిన ఫీల్ గుడ్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏయూ వైద్యులు డాక్టర్ కె.ఎస్.ఎన్ మూర్తి, కెజిహెచ్ పూర్వ సూపరిండెంట్ డాక్టర్ అర్జున్, డాక్టర్ రాధాకాంత్, డాక్టర్ ఎన్.ఏ.డి పాల్ ,విజెఎఫ్ అద్యక్షులు గంట్ల శ్రీనుబాబు తదితరులు ప్రసంగించారు. అనంతరం ఫ్రంట్ లైన్ వారియర్కు వివిధ సైకోమెట్రిక్ పరీక్షలు నిర్వహించారు.

లా కాలేజీ - ఐటీ సెజ్ 80 అడుగుల రహదారి మాస్టర్ ప్లాన్ పరిశీలన

వియంఆర్డిఏ : లా కాలేజీ - ఐటీ సెజ్ 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రహదారిని క్షేత్ర స్థాయిలో మెట్రో పాలిటన్ కమీషనర్ పి కోటేశ్వరరావు పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఇక్కడ 5 రహదారులు కలిసే జంక్షన్ వద్ద అభివృద్ధి చెయ్యబడే ట్రాఫిక్ ఐలాండ్ ఆకృతులను తయారు చేసే బాధ్యతను ఆసోసియేట్ ప్రొఫెసర్ డా. ముకుంద్ కి అప్పచెప్పడం జరిగిందని, ఆయన రూపొందించిన 3 ఆకృతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన పిమ్మట ఒకదానిని ఖరారు చేయడం జరిగిందని చెప్పారు.

అదేవిధంగా ఏపీ ట్రాన్సకో అధికారులతో మాట్లాడి 132 కేవీ లైన్ల వేసే పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయా లని సూచిం చారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, విద్యుత్ కార్యనిర్వాహక ఇంజనీర్ సోమశేఖర్, ఏపీ ట్రాన్సకో కార్యనిర్వాహక ఇంజనీర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే వైఎస్సార్సీపీ గెలుపుకి శ్రీ రామరక్ష

- యాభైవ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్

మాధవధార : గ్రేటర్ విశాఖ 50 వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి వావిళ్ళపల్లి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మాధవధార రామాలయం వీధి లోని గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని సంక్షేమ పథకాలను అర్హులు అందరికీ అందే విధంగా కృషి చేస్తారని ఈ సందర్భంగా అయినా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అబ్జర్వర్ భగవతి విజయ్, సీనియర్ నాయకులు పైడి కృష్ణ రావు, బగాది బాలకృష్ణ, పొన్నాడు రాం బాబు, కంచరన రాజేశ్వరరావు, మెట్ట రవికిషోర్, మహిళా నాయకురాలు ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు మహిళలు. వి ప్రసాద్ గడపగడపకు ప్రచార కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగా మహిళలు హారతులు ఇచ్చి నీరాజనాలు పలుకుతున్నారు. సంక్షేమ పథకాలన్నీ జగన్మోహన్‌రెడ్డి దయవల్ల అందుతున్నాయని ఈ సందర్భంగా ఓటర్లు తమ అనుభవాల్ని తెలియజేశారు.

19వ వార్డు పెదజాలారిపేటలో ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారానికి పాల్గొన్న గౌరవనీయులు రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి

విశాఖపట్నం : తూర్పు నియోజకవర్గం, 19 వ వార్డులో జివియంసి ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గం ఇంఛార్జి అక్కరమాని విజయనిర్మలతో 19 =వ వార్డు పెదజాలారిపేట కార్పొరేట్ అభ్యర్థి సురాడ లక్ష్మి (దాసు) ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, ఈ కార్య క్రమంలో గడప గడపకి సమ స్యలు తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సమస్యలో భాగంగా విశాఖపట్నం ఇంతటి అభివృద్ధి చెందినప్పటికీ గత నాయకులు తెలుగుదేశం పరిపాలనలో ఈ ప్రాంతం ఇంకా మురికివాడ గానే మిగిలి పోయింది. ఈ ప్రాంతం అభివృద్ధి కొరకు మీ సహాయం కావాలి అని కొరగా, విజయసాయి రెడ్డి మాట్లాడుతూ పేదజాలరి పేటను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గం ఎలక్షన్ పరిశీల కులు తైనాల విజయకుమార్, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, తూర్పు నియో జకవర్గం ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు బొడ్డు అప్పల నాయుడు మరియు వైయస్సా ర్సిపి పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి మందపాటి సునీతాను గెలిపించండి

అనకాపల్లి : జీవీఎంసీ 82 వార్డు శారద కాలనీ లో మహిళల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కార్పొరేట్ అభ్యర్థులను గెలిపించాలని మహిళల కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ సేవకులు వైసిపి నాయకులు. డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి.వైసీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి రామరాజుపాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జగనన్న ప్రభుత్వం మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పాదయాత్రలో రుణమాఫీ. అమ్మ ఒడి. చేయూత పథకాలు ప్రవేశపెట్టారని వారు తెలియజేశారు. అంతేకాకుండాఎన్నో మహిళలకో కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేశారు. శారదా కాలనీ లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు. కల్కి శ్రీనివాసరావు. దాడి బోగి లింగం. గైపూర్ రాజు. కర్రి భాస్కర్ రావు. కోరుకొండ సాంబశివరావు. రాఘవరావు. సూర్యనారాయణ రెడ్డి. డేనియల్.గైపూర్ త్రినాథ రావు. శంకర్రావు. వాసు. శారద కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

జివియంసి 92వవార్డులో సైకిల్ జోరు

గోపాలపట్నం : గ్రేటర్ విశాఖపట్నం 92వ వార్డులో సైకిల్ మహాజోరుగా గడపగడపకు తిరిగేస్తుంది టిడిపి అభ్యర్థి కాసంమాధవి తన వార్డు ప్రచారంలో జోరు పెంచారు శుక్రవారం నరసింహనగర్ తదితర ప్రాంతాలలో గడప గడపకు తిరిగి ప్రజల సమస్యలను తెలుసు కున్నారు నాకు ఒక్కసారి అవకాసమిస్తె అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అన్నారు సమస్యలను ఒక్కొక్కటిగా పరిస్కరిస్తానన్నారు కార్యక్రమంలొ వార్డుప్రసిడెంటు మూర్తి పట్నాయక్, సెక్రటర ఆనంద్, బంగారు తులసీ రామ్, రాజు, ఏం.జయశంర్, బి.ఈశ్వర రావు, ఎ.నూరిబాబు, బి.రాము అధిక సంఖ్యలో కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ రెపిడెక్స్ స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ

భీమునిపట్నం : భీమిలి ఎస్ఓఎస్ చిల్డ్రన్ విలేజ్ కుటుంబ బలోపిత కార్యక్రమం ద్వారా భీమిలి, రాయి ప్పాలెం, తోటవీధి లలో ఉన్న లబ్ధి దారుల పిల్లలకు ప్రభుత్వ పాటశాలలో చదువు చున్న ఉన్నత పాటశాల విద్యార్థులకు సుమారు 230 ఇంగ్లీష్ రెపిడెక్స్ స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల పుస్తకాలను పంపిణీ చేశారు. దీని ద్వారా ప్రభుత్వ పాటశాలలో చదువు చున్న విద్యార్థు లకు ఆంగ్లం లో పట్టు సా దించు టకు కమ్యూ నికేషన్ స్కిల్స్ అభివృద్ధికి ఉపయోగ పడతా యని దీని ద్వారా పిల్లల లో ఆంగ్లం పై ఆసక్తి పెరుగు తుందని తెలియజేసారు. ఈ కార్య క్రమంలో సంస్థ ప్రోగ్రాం మేనేజర్ కె దుర్గ రాజు, కో ఆర్డినేటర్ వి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ పిడిజిల సన్మానం

కాకినాడ : లయన్స్ క్లబ్ పూర్వపు గవర్నర్లను సత్కరించే సాంప్రదాయాన్ని కాకినాడ నగరంలో స్థానిక చల్లఫంక్షన్ హాల్‌నందు లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సేత్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ భారీ కార్యక్రమానికి లయన్స్ ఎలైట్ మరియు లయన్స్ తూరంగి క్లబ్‌ల అద్భుత ఆతిథ్యం ఇచ్చింది ఈ అపూర్వ పిడిజిల సన్మాన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 20 లయన్స్ క్లబ్‌లకు చెందిన సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని తమ సేవా స్నేహభావాన్ని ప్రకటించుకున్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఇయర్ సందర్భంగా ఫిబ్రవరి మాసంలో లయన్స్ పూర్వపు గవర్నర్లను సత్కరించే సాంప్రదాయాన్ని అంకిత భావంతో నిర్వహించిన లయన్స్ ఎలైట్ మరియు లయన్స్ తూరంగి క్లబ్ టీమ్‌లను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

మహిళలను, మానవ అక్రమ రవాణా ను నిరోధించడానికి యువత ఉద్యమించాలి

ములగాడ: అవయవాలను అమ్మడానికి, లైంగిక దోపిడికి చిన్నారులను అక్రమంగా రవాణా చేస్తున్నారని, దీనిని యువత శక్తివంతంగా నిరోధించాలని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. స్థానిక మల్కాపురంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ సేవా పథకం కార్యకర్తల అభినందన సందేశం లో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తు....అనేక సామజిక అంశాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన కళాశాల జాతీయ సేవా పథక వలంటీర్లు, ప్రోగ్రాం అధికారులు మానవ అక్రమ రవాణ పై ప్రజలను జాగృతులను చేయాలని అన్నారు. గురువారం ఆంధ్ర విశ్వవిద్యా లయంలో నిర్వహించిన మానవ అక్రమ రవాణ నిరోధ శిక్షణ శిబిరంలో పాల్గొన్న సెయింటే ఆన్స్ కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి మాట్లాడతూ- రాజ్యంగం లోని 23 వ ఆర్టికల్ అన్ని రకాల మానవ అక్రమ రవాణా ను రద్దు చేసిందని, అక్రమ రవాణాకు పాల్పడీ వారు ఎంతటివారైనా చట్ట పరంగా శిక్షింప బడతారని అన్నారు. అంతకు ముందు ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న వారిని ఆంధ్ర విశ్వవిద్యాల మహిళ అధ్యయన విభాగ డైరక్టర్ డాక్టర్ పి. ఉషా జాతం.. సేవా పథకం రాష్ట్ర అధికారి డాక్టర్ రమేష్ రెడ్డి, జాతీయ సేవా పథక రాష్ట్ర శిక్షణ కేంద్ర కో-ఆర్డినటర్ డా. పి. రామచంద్రరావు, జాతం సేవా పథక ఆంధ్ర యూనివర్సిటీ కో-ఆర్డినేటర్ డా. ఎస్. హరినాద్, విజయ నగరం జిల్లా కో- ఆర్డినటర్ శ్రీకాంత్, సెయింట్ ఆన్స్ కళాశాల ప్రోగ్రాం అధికారులు వై. అనసూయదేవి, వి. అంజలీ దేవి, ప్రభృతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన వల టీర్లు జి.రిచా, అలేఖ్య, పి. రాజీ లావణ్య, వై. సౌజన్య, నెక్ పర్విన్ ,రేవతి లను ప్రశంసాపత్రులతో సత్కరించారు.

29వ వార్డ్ టీడీపీ అభ్యర్థి పర్యటన

విశాఖపట్నం : 29వ వార్డ్ టీడీపీ అభ్యర్థి బొట్ట పరదేశి యాదవ్ కార్యకర్తలతో కలిసి శుక్రవారం అంథొని నగర్, రమజో గి పేట, ప్రాంతాలలో ఇంటి..ఇంటి కి వెళ్ళి ప్రచారం చేయడం జరిగినది. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ నాకు అవకాశం ఇస్తే వార్డ్ ని అభివృద్ధి చేసి చుపిస్తా,డ్రైనేజీ ,మంచి నీరు,వీది లైట్లు,రోడ్లు వంటి సమస్యల పై ప్రతీ రోజూ అందుబాటులో ఉంది వార్డ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చెస్తాను అని చెపారు. మా కార్యకర్త సహకారం తొ ఇంకా విస్తృత ప్రచారం చేయడం ద్వారా ముందుకి వెళతాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో....

వార్డ్ కార్యకర్తలు సూరిబాబు ఒమ్మి శ్రీను,పాలిపల్లి కృష్ణ, చిన్నమ్మలు, నరసియమ్మ,మంగవేణీ,లక్ష్మి,పైడి రాజు, బంగారరాజు,ఉదయ్ భాస్కర్,పాసి అప్పా రావు,జోగ మూర్తి,బండి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి...అభివృద్ధి కి చోటివ్వండి

- నగర కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి

ములగాడ: జీవీఎంసీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించి విశాఖ అభివృద్ధి కి చోటు కల్పించాలని నగర కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పెడాడ రామణికుమారి ఓటర్లను కోరారు. శుక్రవారం జీవీఎంసీ 59వ వార్డులో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పెడాడ రమణి కుమారి తో పాటు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు, పశ్చిమ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోటేశ్వరరావు, 59వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ఎం డి షబ్నం లు పాల్గొన్నారు. ముందుగా ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ లోని మజీద్ వద్ద మజీద్ పెద్దలను కలిసి ప్రార్థనలు చేసి వారి దీవెనలు అందుకున్నారు. అనంతరం రమణికుమారి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు. వందేళ్ల చరిత్ర కల్గిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అటువంటి పార్టీ నుంచి జీవీఎంసీ ఎన్నికల బరిలో నిల్చున్న అభ్యర్థులను ఓటు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తెదేపా, వైకాపా పాలన లో ప్రజలు అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రజలు అన్ని విధాలుగా శంతోషంగా ఉండాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ఎం డి షబ్నం అన్నారు. మార్చ్ 10వ తేదీన జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో హస్తం గుర్తు పై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని షబ్నం ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మజీద్ పెద్దలు, ముస్లిం సోదరులు, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజయోస్తు 'సైరా'

- నేడు గ్రేటర్ ఎన్నికల 'ప్రచార భేరి' ని ప్రారంభించనున్న ఎంపీ విజయసాయిరెడ్డి
- గ్రేటర్ పీఠాన్ని సీఎం జగన్ కు బహుమతిగా ఇద్దాం
- ఉత్తరాంధ్ర అభివృద్ధి భావి తరాల భవిష్యత్తుకు బంగారు బాట
- విశాఖకు స్మార్ట్ సిటీ గుర్తింపు వైయస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యమే
- రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కోసం సీఎం జగన్ పాటుపడుతున్నారు
- విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు

విశాఖ సిటీ: రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో విజయాలకు పెట్టింది పేరైనా విజయసాయిరెడ్డిని విశాఖ ప్రజలు "విజయోస్తు సైరా" అంటూ ధీవిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కే కే రాజు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మార్చి 10వ తేదీ నాడు జరగబోయే జివిఎంసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని 'గ్రేటర్ ఎన్నికల భేరీ' నినాదంతో నేడు(శనివారం) ఉదయం 8 గంటలకు విశాఖ ఉత్తర నియోజకవర్గం 49 వ వార్డు వైభవ్ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఎన్నికల భేరిని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, (రాజ్యసభ సభ్యులు) ఎంపీ విజయసాయిరెడ్డి ప్రారంభిస్తున్నట్లు కేకే రాజు తెలియజేశారు. ఈ విషయమై శుక్రవారం నగర పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేకే రాజు మాట్లాడుతూ మార్చి పదో తేదీన జరగబోవు గ్రేటర్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అన్ని వార్డులను కలుపుకుంటూ ఎంపీ విజయసాయి రెడ్డి, మంత్రి అవంతి, ఎంపీ ఎం వివి సత్యనారాయణ, నగర సమన్వయకర్తలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో కలిసి అన్ని వార్డుల్లో ప్రచారం చేస్తున్నట్లు తెలియజేశారు. వార్డుల్లో ప్రచారాన్ని కొనసాగిస్తారని కే కే రాజు తెలియజేశారు. కావున వైకాపా ముఖ్యనాయకులు, అభిమానులు కార్యకర్తలు ప్రజలు సమన్వయంగా పనిచేసి 98 వార్డుల అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 20 నెలల కాలంలోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమం 100% అమలవుతుందని, సీఎం జగన్ ప్రతినిత్యం సంక్షేమం కోసమే పాటు పడుతున్నారని తెలియజేశారు. నవరత్నాల అమలు పరచడంలో రాజీలేని పోరాటం చేస్తున్నారని ప్రతి ఒక్క బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధితోనే భావి తరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయొచ్చని కేకే రాజు పేర్కొన్నారు. విద్య, వైద్య, వ్యాపార రంగాలతోపాటు పర్యాటక రంగం అభివృద్ధి చేయడానికి ఉత్తరాంధ్ర జిల్లాలలో సహజసిద్ధమైన ప్రకృతి సంపద కలిగి ఉందని తెలియజేశారు. విశాఖకు పరిపాలన రాజధాని వస్తే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని, ప్రపంచంలో ఎక్కడి నుండైనా రోడ్డు మార్గం, జలమార్గం, వాయు మార్గాల ద్వారా విశాఖపట్నం త్వరితగతిన చేరుకోవచ్చని ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ కంపెనీలు చొరవ చూపుతాయని అన్నారు. దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి వల్లనే విశాఖపట్నానికి స్మార్ట్ సిటీ గుర్తింపు వచ్చిందని, ఆ మహానేత హయాంలో ఎన్నో పరిశ్రమలు వచ్చాయని ఆరిలోవలో హెల్త్ సిటీ, ఐటీ పరిశ్రమలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, అంతర్జాతీయ విద్యాసంస్థలు, మొదలగు ఎన్నో రకాల అంతర్జాతీయ గుర్తింపు కలిగిన సంస్థలు వచ్చాయని కేకే రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటి విభాగం అధ్యక్షులు మిలీనియం శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి రవి రెడ్డి , మార్కెట్ చైర్మన్ లంక రాజాబాబు, పాల్గొన్నారు.

ముందుగా ఉత్తర నియోజకవర్గం లోని వైభవ వెంకటేశ్వరస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం క్రింది ప్రాంతాల్లో ప్రచారం చేయనున్నారు.

- **ఉదయం 8:45 గంటలకి 53వార్డు శివనగర్**
- **ఉదయం 9:30 గంటలకే 54 వ వార్డు మర్రిపాలెం**
- **ఉదయం 10:30 గంటలకి 55 వార్డు రెడ్డి కంచరపాలెం**
- **ఉదయం 11.30 గంటలకి 42 వార్డు రాజీవ్ గాంధీ విగ్రహం (రైల్వే న్యూ కాలని)**
- **మధ్యాహ్నం 2 గంటలకు 43 వార్డు లో జగ్గారావు బ్రిడ్జి**
- **మధ్యాహ్నం 03 గంటలకు 44 వార్డు శ్రీనివాస్ నగర్**
- **సాయంత్రం 04 గంటలకు 26 వార్డు లాల్ బహదూర్ శాస్త్రి పార్క్**
- **సాయంత్రం 05 గంటలకు 25 వార్డు దుర్గా గణపతి ఆలయం**
- **ఆయా వార్డులో ప్రచారం చేసి , ఆ వార్డుల్లో జరుగు ప్రచారం సభలో మాట్లాడతారు .**

హిందూ ధర్మాన్ని నిర్వీర్యం చేసేందుకు టీడీపీ కుట్రలు

- పంచాయతీల ఓటమి జీర్ణించుకోలేక బాబు దుష్ప్రచారం
- రామతీర్థం సంఘటనపై మొట్టమొదటి స్పందించింది మహాస్వామి వారే
- హైందవ మనోభావాలను దెబ్బతీస్తున్నారు
- స్వరూపానందేంద్ర స్వామివారు హిందూ ధర్మ పక్షపాతి
- మతకలహాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారు
- శారదా పీఠం జోలికొస్తే ఖబర్దార్. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.
- శ్రీ శారద పీఠం భక్తుడు డాక్టర్ బొగ్గు శ్రీను హెచ్చరిక

విశాఖపట్నం : సనాతన హిందూ ధర్మాన్ని నిర్వీర్యం చేసేందుకు రాష్ట్రంలో టీడీపీ నాయకులతో పాటు, కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి భక్తుడు డాక్టర్ బొగ్గు శ్రీను తీవ్రంగా హెచ్చరించారు. ఈ విషయమై శుక్రవారం స్థానిక వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బొగ్గు శ్రీను మాట్లాడుతూ

గత కొద్ది రోజుల నుండి ప్రతిపక్ష పార్టీలు కొంతమంది దుష్టశక్తులు, పెయిడ్ ఆర్టిస్టులతో కలసి విశాఖ శ్రీ శారదా పీఠాన్ని, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారిని టార్గెట్ గా చేసుకుని వారిపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు బొగ్గు శ్రీను తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో సనాతన హిందూ ధర్మం చాలా పవిత్రమైనదని భక్తులు వారి యొక్క మనోభావాలను వారికి నచ్చిన రీతిలో వ్యక్తం చేసుకోవచ్చును. హిందూ ధర్మాన్ని దేశం నలుమూలల వ్యాపింప జేస్తున్న విశాఖ శ్రీ శారదా పీఠం స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారి ఆశీస్సులు కొరకు ఎవరైనా స్వామి వద్దకు రావచ్చునని అలా వస్తున్న భక్తులను కించపరిచే విధంగా మాట్లాడడం టిడిపి నాయకులకు తగదన్నారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగి మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా రాజ్యాంగపరమైన పదవులు చేపట్టి న చంద్రబాబు నాయుడు విచక్షణారహితంగా మహాస్వామి వారి పై దుష్ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు దగ్గర నుండి టీడీపీకి చెందిన అగ్రనేతలు అందరూ మహా స్వామి ఆశీస్సులు అందుకున్న వారేనని గుర్తు చేశారు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఆశించదగ్గ రాకపోవడంతో ఏమీ చేయలేక ఏదో ఒక విధంగా మతకలహాలు సృష్టించేందుకు చంద్రబాబు నాయుడు ఆడుతున్న నాటకాలలో ఇది ఒక భాగమని బొగ్గు శ్రీను పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి విశాఖ నగరంలో పెయిడ్ ఆర్టిస్ట్ గా వ్యవహరిస్తున్న చిన్న చిన్న నాయకులు, రౌడీషీటర్లు శారదా పీఠం పై దుష్ప్రచారం చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

రాజశ్యామల అమ్మవారు కొలువైన విశాఖ శ్రీ శారదా పీఠంపైనా, స్వరూపానందేంద్ర సరస్వతీ మహస్వామి పైనా దుష్ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు చేపడతామని అన్నారు.

హిందూ ధర్మ పక్షపాతిగా మహా స్వామి వారు లోకకల్యాణం కోసం నిత్యం యజ్ఞ యగాదులు నిర్వహిస్తూ, సమాజ హితం కోరుకునే స్వామిపై వ్యకిగత ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు ప్రధాన సూత్రధారి ప్రతిపక్ష టిడిపి పార్టీ వ్యక్తులే నని అన్నారు. విజయనగరం జిల్లా రామతీర్థం లో జరిగిన సంఘటన లో మొట్టమొదటి స్పందించింది విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి లేనని, అలాగే అంతర్వేది రథం దగ్ధమైన విషయంలో తక్షణమే స్పందించి ప్రభుత్వ పెద్దల తో మాట్లాడి బాధితుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ, దగ్ధమైన రథం స్థానంలో నూతన రథం నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది శ్రీ శారదా పీఠాధిపతులేనని గుర్తుచేశారు.

అమ్మవారి ఆశీస్సులతో పీఠం ప్రాముఖ్యత దేశమంతా విస్తరించడం కొంతమందికి కంటగింపుగా మారిందని విమర్శించారు. విశాఖ శ్రీ శారదా పీఠం రాజకీయాలకు అతీతమైనదని, సాదారణ ప్రజలు కూడా నిస్సంకోచంగా స్వామిని దర్శించుకుంటారని, ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర డిజిపి గౌతమ్ సవాంగ్ మరికొంతమంది అధికారులు అనధికారులు స్వామివారి ఆశీస్సులు కొరకు శారదాపీఠాన్ని సందర్శించారని బొగ్గు శ్రీను తెలియజేశారు.

చిన్ననాటి నుంచి తాను స్థానిక ప్రజలకు స్వామి చేస్తున్న సేవ కార్యక్రమాలు చూస్తూ పెరిగానని, ఆయనపై దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. పీఠంపై గాని, స్వామివారి పై గాని ఎవరైనా, ఎంతటివారైనా లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నగర పోలీసు కమిషనర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో విజయభాను ప్రతినిధి సనపల చినబాబు, యండమూరి శ్రీనివాస్ (దీనభందు), సాయి, మరియు శారదాపీఠం భక్తులు పాల్గొన్నారు.

జగన్ పరిపాలన
ప్రతిపక్షాలను సైతం ఆకర్షిస్తుంది

- ప్రజాసంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలి
- టీడీపీ నుంచి సుమారు 400 మంది వైకాపా లో చేరిక

రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి

విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడతున్న సంక్షేమం మరియు అభివృద్ధికి ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీతో పాటు అనేక ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలు చేరుతున్నారని జగన్మోహన్ రెడ్డి పరిపాలన జనరంజకంగా సాగుతుందనడంలో ఇంతకంటే నిదర్శనమే ముంటుందని వైకాపా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి , రాజ్యసభ సబ్యులు విజయసాయి రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో 11, 14, 24 వార్డుల నుండి తెలుగుదేశంతో పాటు ఇతర పార్టీలకు చెందిన 40 మంది ముఖ్య నేతలతో పాటు సుమారు 400 మంది నాయకులు కార్యకర్తలు విజయపాయి రెడ్డి సమక్షంలో ఉత్తర నియోజక వర్గ సమన్వయ కర్త కె కె రాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ మేరకు విజయసాయి రెడ్డి వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పేదప్రజలకు ఇస్తున్న ప్రాధాన్యత, అములు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమం కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు.

ఈ చేరికలు రానున్న ఎన్నికలలతో పార్టీకి మరింత బాలాన్ని ఉత్తేజాన్ని ఇస్తాయని అన్నారు. నూతనంగా చేరిక అబ్యర్థులు పార్టీకోసం మరియు ముఖమంత్రి ఆకాంక్ష అయిన ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు.

విశాఖపట్నం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారిని కోరారు.

పార్టీలో చేరినవారు :

ఎస్.వి.టి సత్యనారాయణ, గొంప ధర్మ యాదవ, ఎస్.వి.టి శ్రీనివాస్, రమేష్ కుమార్ , సుబ్రహ్మణ్యం, వాసు, శైలజ , నమ్మి నరసింగ రావు , తాత రావు , కిషార్ కుమార్, కనక రెడ్డి , తెలుగు దేశం నుండి 250 మంది , జనసేన నుండి 150 మంది, ఇతరాలు 100 మంది దాక పార్టీ లో చేరిన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కే.కే రాజు, మాజీ శాసన సభ్యులు ఎస్.ఎ రెహమన్ , పుడా మాజీ చైర్మన్ రవి, రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి రవి రెడ్డి, పార్టీ నాయుకులు భరణికాన రామా రావు, పార్లమెంట్ ఐ.టి విభాగం అధ్యక్షులు ధర రెడ్డి ,14వ వార్డు పార్టీ అభ్యర్థిలు కే అనిల్ కుమార్ రాజు , సాడి పద్మా రెడ్డి (24 వ వార్డు) రెడ్డి , జ్యోతి (30 వ వార్డు) , లక్ష్మి రాము (33 వ వార్డు), తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com